# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

బుధవారం, 11 సెప్టెంబర్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## తెలంగాణలో 4 మెడికల్ కాలేజీల ఏర్పాటుకు ఎన్ఎంసీ అనుమతి

**హైదరాబాద్:** తెలంగాణలో మరో నాలుగు ప్రభుత్వ వైద్య కళాశాలలకు జాతీయ వైద్య మండలి(ఎన్ఎంసీ) అనుమతి ఇచ్చింది. యాదాద్రి-భువనగిరి, మహేశ్వరం, కుత్బుల్లాపూర్, మెదక్ ప్రభుత్వ వైద్య కళాశాలలకు అనుమతులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర వైద్య, విద్య డైరెక్టరేట్ (డీఎంఈ)కు మంగళవారం ఎన్ఎంసీ సమాచారం ఇచ్చింది. దీంతో మరో 200 ప్రభుత్వ ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి వచ్చాయి. 2024-25 విద్యా సంవత్సరానికి కొత్తగా ఎనిమిది ప్రభుత్వ వైద్య కళాశాలలకు సంబంధించి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ఎన్ఎంసీకి ప్రతిపాదనలు పంపగా.. గత నెల ములుగు, నర్సంపేట, గద్వాల, నారాయణపేటకు అనుమతి ఇవ్వగా మరో నాలుగింటిని తిరస్కరించింది. ఈ నేపథ్యంలో యాదాద్రి-భువనగిరి, మహేశ్వరం, కుత్బుల్లాపూర్, మెదక్ ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రారంభానికి వీలుగా రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ వాటిలో - మిగతా 2వ పేజీలో

# మహిళా వర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు

**మహిళా కమిషన్ సభ్యురాలిగా ఆమె మనవరాలు శ్వేత: సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన**

**హైదరాబాద్, రవీంద్రభారతి:** తెలంగాణ రాష్ట్ర సాధనలో దొరల అరాచకాలకు ఎదురొడ్డి నిలిచిన వీరవనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ పేదలకు భూముల హక్కులు కల్పించారని, పీవీ నరసింహారావు భూసంస్కరణలు అమలు చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీలు, పేదలకు భూహక్కులు లభించాయని చెప్పారు. చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా రవీంద్రభారతిలో మంగళవారం రాత్రి జరిగిన నృత్యరూపకాన్ని సీఎం తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి భవిష్యత్ తరాలకు గుర్తుండేలా కోఠిలోని తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయానికి ఆమె పేరు పెడుతున్నామని తెలిపారు. తెలంగాణ కోసం పోరాడటంతో పాటు సర్వం కోల్పోయిన యోధులు, వీరులు, మహనీయుల సేవలను తమ ప్రభుత్వం ఎప్పటికీ స్మరించుకుంటుందని సీఎం చెప్పారు. ఈ క్రమంలోనే ఐఐహెచ్‌టీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టామన్నారు. ప్రొఫెసర్ కంచె ఐలయ్య సూచనలతో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రివర్గ సహచరుల అనుమతితో తక్షణమే మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు ప్రకటిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే ప్రజాభవన్‌కు జ్యోతిరావు ఫులే పేరు పెట్టామని గుర్తుచేశారు.

### ధరణి ద్వారా గుంజుకున్న భూములను తిరిగి తీసుకుంటాం

దశాబ్దాల క్రితం పేదలకు ఇచ్చిన ఎసైన్డ్ భూములు, పట్టాలను గత ప్రభుత్వంలోని పెద్దలు ధరణి ద్వారా గుంజుకున్నారని, వాటిని తిరిగి తీసుకునేందుకు చాకలి ఐలమ్మ స్ఫూర్తితో పోరాటం కొనసాగిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పోరాడేతత్వం ఉన్నవారు, మహిళల రక్షణకు పాటుపడుతున్న వారిని తాము ప్రోత్సహిస్తున్నామని, అందులో భాగంగా చాకలి ఐలమ్మ - మిగతా 2వ పేజీలో



# ప్రత్యేక గ్రాంట్‌గా రూ.71 వేల కోట్లు ఇప్పించాలి

## కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటాను 41 శాతం నుంచి 50 శాతానికి పెంచాలి

## జీఎస్‌డీపీని పరిగణనలోకి తీసుకుని కేంద్రం నిధులివ్వాలి

**హైదరాబాద్:** 'ఉచితం' కింద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేసే వ్యయాన్ని తప్పనిసరి పెట్టుబడులుగా గుర్తించాలని 16వ ఆర్థిక సంఘాన్ని తెలంగాణ ప్రభుత్వం కోరింది. రైతుభరోసా, రుణమాఫీ, ఆహార రాయితీలు వంటివి నిరుపేదలకు ఆర్థిక స్థిరత్వాన్ని, సామాజిక భద్రతను కల్పిస్తాయని ఆర్థిక సంఘానికిచ్చిన ప్రతిపాదనల్లో విన్నవించింది. 'తలసరి ఆదాయం జాతీయ సగటు రూ.1.84 లక్షలతో పోలిస్తే.. తెలంగాణలో చాలా ఎక్కువగా రూ.3.57 లక్షలుంది. హైదరాబాద్ వంటి పట్టణ కేంద్రాల్లోనే అభివృద్ధి ఎక్కువగా కేంద్రీకృతమైనందున తలసరి ఆదాయంలో గ్రామీణ ప్రాంతాలు వెనుకబడి ఉన్నాయి' అని పేర్కొంది. తెలంగాణలో కొత్తగా చేపడుతున్న అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రత్యేక గ్రాంట్ కింద రూ.71 వేల కోట్లు కేంద్రం నుంచి ఇప్పించాలని ఆర్థిక సంఘాన్ని కోరింది. వీటిలో ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి రూ.13 వేల కోట్లు, మిషన్ భగీరథ నిర్వహణకు రూ.12 వేల కోట్లు, అన్ని మున్సిపాలిటీల్లో భూగర్భ డ్రైనేజీల నిర్మాణానికి రూ.7 వేల కోట్లు, మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుకు రూ.7 వేల కోట్లు ఇవ్వాలనే ప్రతిపాదనలు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం ఆర్థిక సంఘం సభ్యుల ఎదుట ప్రజంటేషన్ ఇచ్చారు.




**ఆర్థిక సంఘం వద్ద సీఎం వివిధ అంశాలు ప్రస్తావించడంతో పాటు పలు ప్రతిపాదనలు చేశారు.**

1. కేంద్ర ప్రాయోజిత పథకాల(సీఎస్ఎస్) అమలు కష్టం
2. రుణాల పునర్వ్యవస్థీకరణకు మద్దతివ్వాలి
3. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటా పెంచాలి
4. తెలంగాణలో అసమానతలను పరిష్కరించాలి
5. రాష్ట్ర జనాభా 2.8 శాతం.. జాతీయ జీడీపీకిచ్చేది 5.1 శాతం
6. అన్ని రంగాల్లో ముందంజ..
7. రెవెన్యూ రాబడులు తగ్గాయి
8. ఆర్థిక ద్రవ్యలోటు దారుణం
9. కొండలా పెరిగిన అప్పులు..
10. దీర్ఘకాలిక ఆర్థిక భారం
11. కేంద్రం నుంచి విడుదల కాని నిధులు
12. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగం అధికం
13. పోషకాహారంపై దృష్టిపెట్టాలి
14. విద్యలో వెనుకబడ్డాం
15. రాష్ట్ర ప్రాజెక్టులకు కేంద్ర మద్దతు కావాలి



# రాష్ట్రానికి సవాలుగా రుణ భారం

### 16వ ఆర్థిక సంఘంతో భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి

### రూ.6.85 లక్షల కోట్లకు చేరిన అప్పులు

### అధిక భాగం అప్పులు, వడ్డీల చెల్లింపులకే

**హైదరాబాద్:** రాష్ట్రానికి సవాలుగా మారిన భారీ రుణాలను రీస్ట్రక్చర్ చేసేందుకు అవకాశం కల్పించాలని, లేనిపక్షంలో రాష్ట్రానికి అదనపు ఆర్థి క సహాయం అందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి 16వ ఆర్థిక సంఘానికి విజ్ఞప్తి చేశారు. గత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి రూ.6.85 లక్షల కోట్లకు చేరిన రుణ భారం రాష్ట్రానికి సవాలుగా మారిందని చెప్పారు. మంగళవారం ప్రజాభవన్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగరియా, ఇతర సభ్యుల బృందంతో సీఎం సమావేశమయ్యారు. ఆర్థిక పరిస్థితి, ప్రభుత్వ ప్రాథమ్యాలు, అభివృద్ధి ప్రణాళికలు, నిధుల అవసరాలను బృందం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లా డుతూ.. బలమైన పునాదులు, చక్కటి ఆర్థిక వ్యవస్థ ఉన్నప్పటికీ రాష్ట్రం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని చెప్పారు. గత పదేళ్లలో ప్రభుత్వం (గత) భారీగా అప్పులు చేసిందని, రాష్ట్ర ఆదాయంలో అధిక భాగం రుణాలు, వడ్డీ చెల్లించేందుకే వెచ్చించాల్సిన పరిస్థితిని తీసుకొచ్చిందని అన్నారు. రుణాలు, వడ్డీలను సక్రమంగా చెల్లించని పక్షంలో రాష్ట్ర పురోగతిపై భారం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రుణాల సమస్యను పరిష్క రించేందుకు సహాయం చేయాలని కోరారు.

### నిధులు మళ్లించాల్సి వస్తోంది: డిప్యూటీ సీఎం భట్టి

తెలంగాణ తీవ్ర సంధికాలంలో ఉందని, రూ.6.85 లక్షల కోట్లకు పైగా అప్పులకు అసలు, వడ్డీలు చెల్లించేందుకు గాను అభివృద్ధి పనులకు కేటాయించాల్సిన నిధులు మళ్లించాల్సి వస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క 16వ ఆర్థిక సంఘానికి తెలిపారు. ప్రభుత్వానికి ఉన్న రుణాలను - మిగతా 2వ పేజీలో




## టార్గెట్ 'హైడ్రా'.. బీజేపీ నేతల కొత్త ప్లాన్!

**హైదరాబాద్:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన హైడ్రా చర్చనీయాంశంగా మారింది. చెరువుల పరిరక్షణ, ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పరిధిలో అక్రమ కట్టడాల కూల్చివేతలే లక్ష్యంగా హైడ్రా పనిచేస్తోంది. ఈ నేపథ్యంలో హైడ్రా పనితీరుపై ప్రతిపక్షాలు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సామాన్యుల నివాసాలను మాత్రమే టార్గెట్ చేస్తూ హైడ్రా.. కొత్త డ్రామాలకు తెరతీసిందంటూ విమర్శలు చేస్తున్నారు. ఈ క్రమంలో స్థానిక బీజేపీ నేతలు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇక నుంచి నగరంలోని చెరువులన్నింటినీ తిరిగి ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లను ఆక్రమించి కట్టిన కట్టడాల వివరాలను బీజేపీ నేతలు సేకరించనున్నారు. ఇందులో భాగంగా ఎనిమిది మంది బీజేపీ ఎమ్మెల్యేలు రోజుకు ఒకరు ఒక్కో చెరువును పరిశీలించనున్నారు. ఈ సందర్భంగా ఆక్రమణలకు గురైన వివరాలన్నింటినీ హైడ్రాకు అందజేస్తారు. ఇక, వాటిపై చర్యలు తీసుకోవాల్సిందిగా ఒత్తిడి పెంచుతారని ఆ పార్టీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ చెప్పుకొచ్చారు. తాజాగా బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.. చెరువులను కబ్జా చేసి నిర్మాణం చేసిన భవనాలను కూల్చడంపై మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. హైడ్రా పక్షపాత ధోరణిపైనే మాకు అనుమానాలు - మిగతా 2వ పేజీలో

## అరికెపూడి బీఆర్ఎస్‌లోనే ఉన్నాడు: శ్రీధర్ బాబు


**హైదరాబాద్:** తెలంగాణలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు బుద్ధి చెప్పినా వారి తీరు మారడంలేదని మండిపడ్డారు మంత్రి శ్రీధర్ బాబు. అలాగే, అసెంబ్లీ రూల్ బుక్ ప్రకారమే కమిటీల నియామకం జరిగిందని చెప్పుకొచ్చారు. ప్రతిపక్షానికి చెందిన సభ్యుడిని పీఏసీ ఛైర్మన్‌గా చేస్తే ఎందుకు తప్పు పడుతున్నారని ప్రశ్నించారు. కాగా, మంత్రి శ్రీధర్ బాబు మంగళవారం మీడియాతో మాట్లాడుతూ..'అసెంబ్లీ ఛైర్‌ను కొందరు ప్రతిపక్ష నేతలు అప్రతిష్ట పాలు చేస్తున్నారు. బీఆర్ఎస్ నేతల్లో ఆక్రోశం కనిపిస్తోంది. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ అన్ని వ్యవస్థలను నాశనం చేసింది. ప్రతిపక్షానికి చెందిన సభ్యుడిని పీఏసీ ఛైర్మన్‌గా చేస్తే ఎందుకు తప్పు పడుతున్నారు. బీఆర్ఎస్‌లో ఎమ్మెల్యేల మధ్య అభిప్రాయ బేధాలు ఉంటే మాకు ఏం సంబంధం?. పీఏసీ ఛైర్మన్ అరికెపూడి గాంధీ.. తాను బీఆర్ఎస్ సభ్యుడేనని స్పష్టంగా చెప్పారు. సంఖ్యా బలంపరంగా బీఆర్ఎస్ నుంచి ముగ్గురికి అవకాశం ఇచ్చారు. బీఆర్ఎస్ అంటే కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు వీరు ముగ్గురేనా? మిగతా వారు లేరా?. నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అరికెపూడి గాంధీ కలిశారు. అందులో తప్పేముంది?. ప్రజాస్వామ్యం గురించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది. గతంలో సీఎల్పీ లీడర్‌గా భట్టి విక్రమార్క ఉంటే కేసీఆర్ ఓ?ర్వలేకపోయారు. ఎమ్మెల్యేల అంశంలో హైకోర్టు ఏం చేయాలో చెప్పలేదు. నాలుగు వారాల్లో ప్రక్రియ మొదలు పెట్టాలని చెప్పింది. లెజిస్లేచర్ వ్యవస్థలో న్యాయవ్యవస్థ జోక్యం ఎంత వరకు ఉంటుందో అనే అంశంపై చర్చ జరుగుతోంది. షెడ్యూల్ ప్రకారం ఇంత సమయంలో నిర్ణయం జరగాలని చెప్పలేదు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారంతా ఎంతో సంతోషంగా ఉన్నారు' అంటూ కామెంట్స్ చేశారు. మరోవైపు.. పీఏసీ ఛైర్మన్ - మిగతా 2వ పేజీలో



## కొత్త లైన్, ఉప్పల్ స్టేషన్.. రైల్వే మంత్రికి బండి సంజయ్ లేఖ



**ఢిల్లీ:** కరీంనగర్-హసన్‌పర్తి కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టు పూర్తి నివేదిక (డీపీఆర్) సిద్ధమైనందున నిర్మాణ పనులకు అనుమతి ఇవ్వాలని కేంద్ర మంత్రి బండి సంజయ్..రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరారు. ఈ మేరకు ఢిల్లీలో రైల్వే మంత్రిని కలిసి బండి సంజయ్ లేఖ ఇచ్చారు. ఈ సందర్భంగా - 2లో




## నిబంధనల ప్రకారం ముందుకెళ్తాం: స్పీకర్

**హైదరాబాద్:** తెలంగాణలో ఎమ్మెల్యేల ఫిరాయింపులకు సంబంధించి కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇక, కోర్టు వ్యాఖ్యలపై తాజాగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పందించారు. ఈ క్రమంలో నిబంధనల ప్రకారం నడుచుకుంటామని కామెంట్స్ చేశారు. కాగా, స్పీకర్ గడ్డం ప్రసాద్ తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ఫిరాయింపులకు సంబంధించి కోర్టు నాలుగు వారాల గడువు ఇచ్చింది. నిబంధనల ప్రకారం మేము నడుచుకుంటాం. పార్టీ ఫిరాయింపుల వ్యవహారం కోర్టు పరిధిలో ఉంది. నేను తీసుకునే నిర్ణయం రాబయే కాలంలో తెలుస్తుంది అంటూ - 2వ పేజీలో

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, 11 సెప్టెంబర్, 2024

## తెలంగాణలో 4 మెడికల్ కాలేజీల ఏర్పాటుకు ఎన్ఎంసీ అనుమతి

(మొదటి పేజీ తరువాయి)

లోపాలు సరిదిద్దింది. ప్రధానంగా ఈ నాలుగు చోట్ల 220 పడకల ఆసుపత్రులను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు ఎన్ఎంసీ నిర్దేశించిన మేరకు ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లను నియమించింది. రెండు వారాల క్రితం మరోమారు అనుమతికి దరఖాస్తు చేయగా అన్ని అంశాలను పునఃపరిశీలించిన ఎన్ఎంసీ ఆమోదముద్ర వేసింది.

## మహిళా వర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు

(మొదటి పేజీ తరువాయి)

మనవరాలు శ్వేత ఐలమ్మను మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమిస్తున్నామని ప్రకటించారు. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, బస్వరాజ్ సారయ్య, వ్యవసాయ కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, దేవాదాయశాఖ కమిషనర్ శైలజా రామయ్యర్, పర్యాటకశాఖ ముఖ్య కార్యదర్శి వాణిప్రసాద్, కంచె ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అరికెపూడి బీఆర్ఎస్‌లోనే ఉన్నాడు: శ్రీధర్ బాబు

(మొదటి పేజీ తరువాయి)

అరికేపూడి గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి పక్షంలో ఉన్నాను తనకు పీఏసీ పదవి ఇచ్చారని గాంధీ అన్నారు. అలాగే, సీఎం రేవంత్‌ను కలిసినప్పుడు తాను కాంగ్రెస్ కండువా కప్పుకోలేదు. ఆలయానికి సంబంధించిన శాలువానే తనకూ కప్పారని అన్నారు. అభివృద్ధి కోసం రేవంత్ రెడ్డితో కలిసి పనిచేస్తానని చెప్పుకొచ్చారు. పీఏసీ చైర్మన్ హరీష్ రావుకు ఇస్తేనే ప్రతిపక్షంగా భావిస్తారా.. వేరే వాళ్లకు ఇస్తే ఒప్పుకోరా అని సూటిగా ప్రశ్నించారు. ఇదే సమయంలో తనపై విమర్శలు చేసే వారికి ఇదే నా సవాల్.. దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని చాలెంజ్ చేశారు. ఎలాంటి పరిణామాలకైనా తాను సిద్ధమని ప్రకటించారు. బీఆర్ఎస్ నేతలు పదేళ్లు ఏం చేశారో గుర్తుతెచ్చుకోవాలని హితవు పలికారు.

## కొత్త లైన్, ఉప్పల్ స్టేషన్.. రైల్వే మంత్రికి బండి సంజయ్ లేఖ

(మొదటి పేజీ తరువాయి)

బండి సంజయ్ లేఖలో..'కరీంనగర్ నుండి హసన్‌పర్తి వరకు 61.8 కి.మీల మేరకు నిర్మించే కొత్త రైల్వే లైన్‌కు రూ.1415 కోట్లు వ్యయం అవుతుంది. ఈ మేరకు డీపీఆర్ కూడా సిద్ధమైందని తెలిపారు. రైల్వే బోర్డులో ఈ అంశం పెండింగ్‌లో ఉందని, తక్షణమే ఆమోదం తెలపాలని కోరారు. కొత్త రైల్వే లైన్ నిర్మాణం పూర్తయితే కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని, కరీంనగర్-వరంగల్ మధ్య వాణిజ్య కనెక్టివిటీ పెరిగి ఆర్థిక వృద్ధికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. దీంతోపాటు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ రైల్వే స్టేషన్‌ను అప్ గ్రేడ్ చేయాలని, జమ్మికుంట స్టేషన్ వద్ద దక్షిణ్ ఎక్స్‌ప్రెస్ రైలు ఆగేలా అధికారులను ఆదేశించాలని కోరుతూ మరో లేఖ అందజేశారు. ఉప్పల్ స్టేషన్ అప్ గ్రేడ్‌లో భాగంగా ప్లాట్ ఫాం, రైల్వే స్టేషన్ భవనాన్ని ఆధునీకరించాలని, కొత్త రైల్వే సేవలను ప్రవేశపెట్టాలని కోరారు. ప్రయాణీకుల రాకపోకలకు సంబంధించిన సౌకర్యాలను మెరుగుపర్చాలని, పార్కింగ్‌ను విస్తరించాలన్నారు. అలాగే, సోలార్ ప్యానల్స్‌ను కూడా అమర్చాలని, టిక్కెట్ కౌంటర్, లగేజీ నిర్వహణ వ్యవస్థను మెరుగుపర్చాలని లేఖలో పేర్కొన్నారు. ప్రజలకు ఎంతో మేలు కలిగించే ఉప్పల్ రైల్వే స్టేషన్ ఆధునీకరణకు సంబంధించి నిధులను వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## టార్గెట్ 'హైడ్రా'.. బీజేపీ నేతల కొత్త ప్లాన్!

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నాయి. అభివృద్ధి పేరుతో దాదాపు పాతిక చెరువులను రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బడా బాబులకు ప్రభుత్వం కట్ట బెట్టింది. చెరువు మధ్యలో నుంచే రోడ్ల నిర్మాణం జరి గింది. వీరికి ఎలాంటి నోటీసులు జారీ కాలేదు.

**హైడ్రా చిత్తశుద్ధితో పని చేయడం లేదు...**

సల్కం చెరువులో కట్టిన ఫాతిమా కాలేజీకి నోటీసులు ఇచ్చారా?. ఒకవేళ ఇచ్చినట్లయితే వాటిని ఇంత వరకు ఎందుకు బహిర్గతం చేయలేదు. మజ్లిస్ నేతల జోలికి వెళ్లడానికి హైడ్రాకు, రాష్ట్ర ప్రభుత్వానికి సాహసం లేదా? నానక్‌రామ్‌గూడలో చెరువులను మీనాక్షి బిల్డర్లు, వంశీరాం బిల్డర్లు చెరువులో నిర్మాణాలు చెపట్టారు. వారిపై చర్యలెందుకు లేవని ప్రశ్నించారు. పేదలపై మాత్రమే హైడ్రా తన ప్రతాపాన్ని చూపిస్తున్నదని, పెద్దల కబ్జాల వివరాలన్నింటినీ సమర్పించి ఒత్తిడి పెంచుతామని అన్నారు. ఒకవేళ చర్యలు తీసుకోని పక్షంలో హైకోర్టును ఆశ్రయిస్తామని వార్నింగ్ ఇచ్చారు.

## నిబంధనల ప్రకారం ముందుకెళ్తాం: స్పీకర్

(మొదటి పేజీ తరువాయి)

కామెంట్స్ చేశారు.

**మూడు పిటిషన్లపై విచారణ..:** 2023 నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున విజయం సాధించి, తర్వాత కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావును అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇదే విధంగా ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ తరఫున విజయం సాధించిన దానం నాగేందర్ ఎమ్మెల్యేగా రాజీనామా చేయకుండా కాంగ్రెస్‌లో చేరారని, ఆయనను అనర్హుడిగా ప్రకటించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మరో పిటిషన్ వేశారు. అలాగే నాగేందర్‌ను అనర్హుడిగా ప్రకటించాలని కోరుతూ ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించినా స్పీకర్ సమయం ఇవ్వడం లేదంటూ బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి ఇంకో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి సుదీర్ఘ విచారణ చేపట్టిన విషయం తెలిసిందే.

**ఇదీ తీర్పు..:** బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఏప్రిల్‌లో ఒక పిటిషన్, జూలైలో ఇంకో పిటిషన్ దాఖలు చేశారు. సుదీర్ఘ విచారణ అనంతరం ఆగస్టు 10 తీర్పు రిజర్వు చేశాం. ఇప్పటివరకు అనర్హత పిటిషన్లపై ఏం నిర్ణయం తీసుకున్నారో తెలియదు. ఈ నేపథ్యంలో రిట్ పిటిషన్లలో ఉపశమనం పొందేందుకు పిటిషనర్లు అర్హులని ఈ కోర్టు అభిప్రాయపడుతోంది. స్పీకర్ కార్యాలయానికి రాజ్యాంగ హోదా, గౌరవం ఉంది. అనర్హత పిటిషన్లను వెంటనే రాష్ట్ర శాసనసభ స్పీకర్ ముందు ఉంచాలని స్పీకర్ కార్యదర్శిని ఆదేశిస్తున్నాం. ఇరుపక్షాల వాదనలు, డాక్యుమెంట్లు, వ్యక్తిగత వాదనలకు సంబంధించి నేటి నుంచి నాలుగు వారాల్లోగా షెడ్యూల్ నిర్ణయించాలి. నాలుగు వారాల్లో ఏం తేల్చకపోతే సుమోటోగా విచారణ చేపడతాం. తగిన ఆదేశాలను మేమే ఇస్తాం అని న్యాయమూర్తి జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి తీర్పు ఇచ్చారు.

# రాష్ట్రానికి సవాలుగా రుణ భారం

(మొదటి పేజీ తరువాయి)

రీస్ట్రక్చర్ చేసేందుకు సాయమందించాలని కోరారు. మంగళవారం ప్రజాభవన్‌లో జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ డిమాండ్లు, సూచనలను ఆయన ఆర్థిక సంఘం ముందుంచారు. కేంద్ర ప్రాయో జిత పథకాల (సీఎస్ఎస్) కోసం ఇచ్చే గ్రాంట్లను మూసపద్ధతిలో కాకుండా, ఆంక్షలు, కోత లు లేకుండా ఇవ్వాలని కోరారు. తెలంగాణలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల్లో సంపదను సృష్టించే రంగాలు కొద్ది మంది చేతుల్లోనే ఉండిపోయాయని చెప్పారు. ఆర్థిక సంఘంతో భేటీ తర్వాత ప్రజాభవన్‌లో విలేకరులతో మాట్లాడు తూ.. రాష్ట్రంలోని సామాజిక అసమానతలు, భౌగోళిక పరిస్థితులను ఆర్థిక సంఘానికి వివరించినట్టు భట్టి తెలిపారు.

**రూ.10 వేల కోట్లు అడిగాం**

రైతు భరోసా, రుణమాఫీ లాంటి కార్యక్రమా ల కు ఆర్థిక సాయం చేయాలని ఆర్థిక సంఘాన్ని కోరామని, అమ్మ ఆదర్శ పాఠశాలలు, ఇంటిగ్రే టెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు రూ.10 వేల కోట్లు ఇవ్వాల్సిందిగా అడిగామని చెప్పారు. స్కి ల్స్ వర్సిటీ, ఐఐటీల అప్‌గ్రేడేషన్, మూసీ ప్రక్షా ళన, ట్రిపుల్ ఆర్, ఫ్యూచర్ సిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఏర్పాటు, స్పోర్ట్స్ వర్సిటీ లాంటి కార్యక్రమాల కోసం కూడా ఆర్థిక సా యం చేయాలని, రాష్ట్రంలో పట్టణ ప్రాంతాల అభివృద్ధికి చేయూతనందించాలని కోరినట్లు తెలి పారు. ఆర్థిక సంఘం సభ్యులు సానుకూలంగా స్పందించారని, తెలంగాణ ప్రభుత్వం తరఫున ఇచ్చిన ప్రజెంటేషన్‌ల విషయంలో వారు సంతృప్తి వ్యక్తం చేశారని చెప్పారు. రుణాల రీస్ట్ర క్చర్ అంశం తమ పరిధిలోకి రాదని ఆర్థిక సంఘం సభ్యులు అంటున్నారు కదా అని ప్రశ్నించగా, తమ అభిప్రాయాన్ని తెలియజేశామని, ప్రధాని, ఆర్థిక మంత్రికి కూడా ఇప్పటికే విన్నవించామని తెలిపారు. ఆర్థిక సంఘం కూడా ఈ విషయంలో తమకు సాయం చేయాలని కోరా మని, అవకాశమున్న ప్రతి చోటా తమ విజ్ఞప్తిని తెలియజేస్తామని భట్టి చెప్పారు. ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రేవంత్.. రాహుల్ మాటలు వినిపించుకునే స్థితిలో లేవా?: వేముల ప్రశాంత్ రెడ్డి



**తెలంగాణ భవన్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు అంటే భయం. అందుకే ఆయనకు పీఏసీ చైర్మన్ ఇవ్వలేదన్నారు మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి. సీఎం రేవంత్ ఓ నియంతగా మారాడు అంటూ ఘాటు విమర్శలు చేశారు. అలాగే, అరికెపూడి గాంధీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడం ప్రపంచమంతా చూసిందని చెప్పుకొచ్చారు. కాగా, ప్రశాంత్ రెడ్డి తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. 'సహజంగా ప్రశ్నించే ప్రతిపక్షానికే పీఏసీ చైర్మన్ పదవి ఇవ్వడం దేశంలో ఆనవాయితీగా వస్తోంది. పీఏసీ చైర్మన్ పదవిని పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేకు ఇవ్వడం పార్లమెంటరీ స్ఫూర్తికి, సంప్రదాయాలకు విరుద్ధం. పీఏసీలో మొత్తం 13 సభ్యులు ఉండాలని.. ఇందులో తొమ్మిది మంది అసెంబ్లీ నుంచి ఉండాలని అసెంబ్లీ రూల్ బుక్‌లో స్పష్టంగా ఉంది. ఎన్నిక పూర్తయిన తర్వాత స్పీకర్ అసెంబ్లీలోనే కమిటీ సభ్యుల పేర్లు ప్రకటించాలి. అసెంబ్లీ రూల్ బుక్‌లో 250 రూల్ కింద పీఏసీకి సంబంధించి ప్రతిపక్షానికి సంఖ్యను బట్టి సభ్యుల సంఖ్యను కేటాయిస్తారు. బీఆర్ఎస్‌కు నిబంధనల ప్రకారం పీఏసీలో ముగ్గురు సభ్యులకు అవకాశం ఉంటుందని చెబితే నామినేషన్లు వేశాము. నేను, హరీష్ రావు, గంగుల కమలాకర్ నామినేషన్లు వేశాము. మధ్యలో అరికెపూడి గాంధీ పేరు ఎక్కడి నుంచి వచ్చింది. పీఏసీ సభ్యుల కన్నా ఎక్కువ నామినేషన్లు వస్తే ఓటింగ్ జరగాలి. ఓటింగ్ జరగకుండానే హరీష్ రావు నామినేషన్‌ను ఎలా తొలగించారు. బీఆర్ఎస్ తరఫున గాంధీ నామినేషన్ వేయడానికి ఎవరు అనుమతించారు. అరికెపూడి గాంధీ బీఆర్ఎస్‌కు చెందిన వ్యక్తి అని మంత్రి శ్రీధర్ బాబు చెబుతున్నారు. గాంధీని పీఏసీ చైర్మన్‌గా నియమించమని కేసీఆర్ సూచించారా?. కేసీఆర్‌ను శ్రీధర్ బాబు ఎప్పుడు సంప్రదించారో చెప్పాలి. పీఏసీ కమిటీల విషయంలో రేవంత్ సర్కార్ అతి పెద్ద తప్పు చేసింది. రాహుల్ గాంధీ మాటలు కూడా వినిపించుకోలేని స్థాయికి రేవంత్ వెళ్లారా?. కాంగ్రెస్‌లో సీనియర్ అయిన జానారెడ్డి వంటి వారు కూడా రేవంత్‌కు చెప్పే స్థితిలో లేరా?. పీఏసీపై స్పీకర్ గడ్డం ప్రసాద్ పునరాలోచన చేయాలని కోరుతున్నాం. పీఏసీ నియామకంపై తెలంగాణ రాజకీయ విశ్లేషకులు స్పందించాలి. పీఏసీపై స్పీకర్ నిర్ణయం మారకపోతే గవర్నర్‌ను కలవడం, ఇతర మార్గాలను కూడా అన్వేషిస్తాం. మోదీ హాయంలో మొదటి రెండు పర్యాయాలు కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా లేకున్నా పీఏసీ చైర్మన్ పదవులు దక్కాయి. మొన్నటికి మొన్న ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సూచన మేరకు కేసీ వేణుగోపాల్‌కు కేంద్రంలో పీఏసీ చైర్మన్ పదవి ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీకి ఢిల్లీలో ఓ సూత్రం.. తెలంగాణలో మరో సూత్రమా?. రాహుల్ రాజ్యాంగం చేతిలో పట్టుకుని తిరుగుతారు.. ఆ రాజ్యాంగం తెలంగాణకు వర్తించదా?. రాహుల్ విధానాలు తెలంగాణలో అమలు కావా?' అంటూ ప్రశ్నించారు.

## బొప్పాయిలో దర్శనమిచ్చిన వినాయకుడు.. వింతను చూసేందుకు క్యూ కట్టిన భక్తులు



రెండు తెలుగు రాష్ట్రాల్లో వినాయక చవితి వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. నిత్యం ధూప దీప నైవేద్యాలతో భక్తులు ఆ గణనాథుడిని కొలుస్తూ తమ కోర్కెలు తీర్చమంటూ వేడుకుంటున్నారు. అయితే, ఈ క్రమంలోనే కాకినాడ జిల్లా గండేపల్లి మండలం సారగపేటలో విచిత్రం చోటుచేసుకుంది. ఓ వ్యక్తి తన ఇంట్లో ఉన్న బొప్పాయి చెట్టుకు కాసిన మొదటి కాయను గణేషుడికి నైవేద్యం పెట్టేందుకు తీసుకెళ్లాడు. పూజ ముగిసిన అనంతరం ప్రసాద వితరణ సమయంలో బొప్పాయిని కోయగా అందులో వినాయకుడి రూపం దర్శనమిచ్చింది. ఈ విషయం ఈ నోట.. ఆ నోట పాకి చివరకి చుట్టుపక్కల గ్రామాలకు కూడా తెలిసింది. ఆ వింతను చూసేందుకు జనం పెద్ద ఎత్తున సాగరపేటకు తరలివస్తున్నారు.

## సెస్‌లు, సర్‌చార్జీల్లో రాష్ట్రాలకు వాటా కుదరదు

### 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగరియా స్పష్టీకరణ



**హైదరాబాద్:** కేంద్ర పన్నుల వాటా పంపిణీలో పనితీరు బాగా ఉన్న రాష్ట్రాలకు అన్యా యం జరుగుతోందనే ఆరోపణలను 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగరియా తోసిపుచ్చా రు. పంపిణీ చేయదగిన కేంద్ర నిధుల నుంచి రాష్ట్రాలకు 41 శాతాన్ని పంపిణీ చేయాలని 15వ ఆర్థిక సంఘం సిఫారసు చేసిందని, చట్టరీత్యా తప్పనిసరిగా కేంద్రం పంపిణీ చేయాల్సిందేనని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నికర పన్నుల ఆదా యంలో సెస్‌లు, సర్‌చార్జీలు సైతం కలిసి ఉంటాయని, వీటిని రాష్ట్రాలకు పంపిణీ చేయడం కుదరదన్నారు. సెస్‌లు, సర్‌చార్జీలను సైతం లెక్కించి కేంద్రం రాష్ట్రాలకు 31 లేదా 32 శాతం నిధులు మాత్రమే ఇస్తోందని రాష్ట్రాలు అంటున్నాయని తెలిపారు. రాష్ట్ర పర్యటనలో భాగంగా మంగళవారం ప్రజాభవన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో భేటీ అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడా రు. కేంద్రం వసూలు చేసే సెస్‌లు, సర్‌చార్జీల్లో సైతం రాష్ట్రాలకు వాటా ఇవ్వాలని సిఫారసు చేస్తారా? అని జర్నలిస్టులు ప్రశ్నించగా, ఈ అంశం ఆర్థిక సంఘం పరిధిలోకి రాదంటూనే.. సెస్‌లు, సర్‌చార్జీలను వసూలు చేసి 100 శాతం తీసుకునే అధికారం కేంద్రానికి రాజ్యాంగం కల్పించిందని చెప్పారు. ఆ విధంగా రాష్ట్రాలకు వాటా ఇవ్వాలంటే రాజ్యాంగ సవరణ చేయాల్సి ఉంటుందన్నారు.


**తెలంగాణ పట్టణాభివృద్ధి ప్రణాళికలు భేష్**

దేశంలో గ్రామీణాభివృద్ధికి అధిక ప్రాధాన్యతని స్తుండడంతో పట్టణాభివృద్ధి నిర్లక్ష్యానికి గురవు తోందని, తెలంగాణ ఈ విషయంలో చాలా ముందుచూపుతో వెళ్తోందని అరవింద్ పనగరి యా ప్రశంసించారు. పట్టణాభివృద్ధికి రాష్ట్ర ప్రభు త్వం వేసిన ప్రణాళికలు ఒక ఆర్థికవేత్తగా తనను ఆకట్టుకున్నాయన్నారు. ఆర్థిక ప్రణాళికల విష యంలో రాష్ట్ర ప్రభుత్వం చాలా స్పష్టతతో ఉందని, ప్రభుత్వం వివరించిన రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలు తమను బాగా ఆకట్టుకున్నాయని చెప్పారు. రాష్ట్రానికి భారంగా మారిన రుణాల రీస్ట్రక్చరింగ్ అంశం తమ పరిధిలోకి రాదని వివరించారు.

**జీఎస్డీపీ ఆధారంగా నిధుల పంపిణీని రాష్ట్రం కోరింది**

ఏ ప్రాతిపదికన కేంద్రం, రాష్ట్రాల మధ్య నిధుల పంపకాలు జరగాలి? ఏ ప్రాతిపదికన రాష్ట్రాల మధ్య నిధుల పంపకాలు జరగాలి? అనే అంశంపై రాష్ట్రం సూచనలు చేసిందని పనగరియా చెప్పారు.

## హైడ్రాకు పోలీస్ స్టేషన్.. భారీగా సిబ్బంది కేటాయింపు



**హైదరాబాద్:** మహా నగరంలో చెరువుల సంరక్షణ, అక్రమ నిర్మాణాల కూల్చివేతలే లక్ష్యంగా హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ(హైడ్రా) దూసుకెళు న్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో తెలంగాణ పోలీస్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. తాజాగా హైడ్రాకు భారీగా సిబ్బందిని కేటాయించింది. హైడ్రాకు 15 మంది సీఐ స్థాయి, 8 మంది ఏఎస్ఐ అధికారుల కేటాయించారు. పోలీస్‌స్టేషన్ ఏర్పాటునకు రంగం సిద్ధం చేశారు. ఈ మేరకు శాంతి భద్రతల అదనపు డీజీ మహేష్ భగవత్ ఉత్తర్వులు జారీ చేశారు. అక్రమదారులపై కేసులు, విచారణను ఈ సిబ్బంది ముమ్మరం చేయనున్నారు. అయితే పలుచోట్ల కూల్చివేతలను స్థానికులు అడ్డుకుంటున్నారు. హైడ్రా అధికారులపై తిరగబడుతూ వారి విధులకు ఆటంకం కలిగిస్తున్నారు.

## రేపు ఢిల్లీకి టీపీసీసీ నూతన అధ్యక్షుడు



తెలంగాణ పీసీసీ అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన మహేష్ కుమార్ గౌడ్ రేపు ఢిల్లీకి వెళ్లనున్నారు. తనమీద నమ్మకంతో అత్యంత కీలకమైన అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగించిన ఏఐసీసీ అధిష్టానాన్ని స్వయంగా కలిసి ధన్యవాదాలు తెలపనున్నట్లు సమాచారం. ఇక ఈనెల 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు ఏఐసీసీ అధిష్టానంతో జరపనున్న చర్చల్లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కూడా పాల్గొననున్నారు. మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పదవుల భర్తీ, పీసీసీ కార్యవర్గ సభ్యుల ఎంపిక వంటి విషయాలపై ఏఐసీసీ నేతలు, రాష్ట్ర నేతలతో ఈ సమావేశం జరపనున్నారు.

## ముఖ్యమంత్రికి వీళ్ల వెతలు కనిపించడం లేదా..

### కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు ఫైర్



కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు హరీశ్‌రావు మండిపడ్డారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బందికి ఆరు నెలలుగా ప్రభుత్వం జీతాలు చెల్లించకపోవడం అమానుషమని అన్నారు. ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నట్లు చెప్పుకునే ముఖ్యమంత్రికి వీరి వెతలు కనిపించకపోవడం శోచనీయమని విమర్శించారు. జీతాలు చెల్లించాలని కోరుతూ సిబ్బంది ఎన్నిసార్లు నిరసనలు తెలియజేసినా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనా ఉండటం లేదని అన్నారు. వారి గోడును పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. విషజ్వరాలు విజృంభించి రోగులతో ఆసుపత్రులు కిక్కిరిసిపోతున్న సమయంలో, ఆసుపత్రుల నిర్వహణను ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధులు విడుదల చేయకుండా చోద్యం చూస్తున్నదని అన్నారు.. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి కాంట్రాక్టర్లకు ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడం ఆసుపత్రి సిబ్బందికి శాపంగా మారిందని హరీశ్‌రావు అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, టీవీవీపీ ఆసుపత్రుల్లో పని చేస్తున్న సిబ్బందికి వెంటనే జీతాలు చెల్లించాలని, పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.

# నిరంకుశత్వానికి ఎదురొడ్డి నిలిచిన వీర వనిత చాకలి ఐలమ్మ

**ఐలమ్మ ఆశయాలు స్పూర్తితో రాష్ట్రంలో రేవంత్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ ప్రభుత్వం**

**ముందుకు సాగుతుంది**

**నీలం మధు ముదిరాజ్..**

**అతిత్వరలో రాహుల్ గాంధీ చెప్పినట్టు రాష్ట్రంలో బీసీ కులగణన...**

**చిట్కుల్‌లో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు...**



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: తెలంగాణ తొలి భూ పోరాట వనిత, నిజాం రజాకార్లకు అరాచకాలకు ఎదురొడ్డి నిలిచిన ఉద్యమ కాగడా చాకలి ఐలమ్మ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని చిట్కుల్లోని ఐలమ్మ కాంస్య విగ్రహం వద్ద పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో చిట్యాల ఐలమ్మ పాత్ర వెలకట్టలేనిదన్నారు. నిజాం రజాకార్ల నిరంకుశ పాలనలో వెట్టి చాకిరితో మగ్గిపోయిన బతుకులను బాగు చేయడానికి, బడుగు జీవుల అస్థిత్వాన్ని పరిరక్షించడానికి బందుకులు పట్టి సమానత్వం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు. ఆనాడు ఆమె చేపట్టిన ఉద్యమం అణచివేతను ప్రశ్నించేలా ప్రజలలో చైతన్యం తీసుకుని వచ్చిందన్నారు. చాకలి ఐలమ్మ స్పూర్తితో మనమంతా ముందడుగు వేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. చాకలి ఐలమ్మ స్పూర్తిని భావితరాలకు అందించాలన్న సంకల్పంతో దేశంలోనే అతి పెద్ద కాంస్య విగ్రహాన్ని చిట్కుల్ గ్రామంలో ప్రతిష్టించామని ఆయన గుర్తు చేశారు.అదే ఐలమ్మ పోరాట పటిమ, ధైర్యాన్ని ఆసరాగా చేసుకుని తాను సైతం ముందుకు వెళు తున్నానని తెలిపారు. ఆమె స్పూర్తితో సబ్బండ వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసమే తాను ఎల్లప్పుడూ కృషి చేస్తూ స్వచ్చంధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని వెల్లడించారు. ప్రజలే తన కుటుంబంగా ముందుకు వెళ్తూ వారి ఆధారభిమానాలతో మరింత సేవ చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మన రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాకలి వెంకటేష్, మాజి సర్పంచ్ సుంకరి రవీందర్, మాజి ఉప సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి,వి నారాయణ రెడ్డి,పొట్టి నారాయణ రెడ్డి, కృష్ణ,మురళీ,వెంకటేశ్, సత్యా నారాయణ,బాబు, కిషోర్, రజక సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



**ఉప్పల్ ప్రెస్ క్లబ్లో జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి జరిగిన పూజా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి,రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు, హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ రావు లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ ఉత్సవ సమితి సభ్యులు, ఉప్పల్ జర్నలిస్టులు పాల్గొన్నారు.**

– ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)

## వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా విగ్రహ అవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నఎమ్మేల్యే బండారి లక్ష్మా రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- రామాంతాపూర్ డివిజన్,ధోబీ ఘాట్ రజక సంగం వారు చాకలి ఐలమ్మ విగ్రహం ఎర్పాటు చేయాలని ఎమ్మేల్యే ని కొరగా తక్షణమే స్పందించి విగ్రహం ఎర్పాటు చెసారు. వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా గౌరవ ఎమ్మేల్యే లక్ష్మా రెడ్డి చాకలి ఐలమ్మ విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మేల్యేమాట్లాడుతూ భూమికోసం బుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్పూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ గంథం జొత్స్నా నాగేశ్వరావు,బాబు యాదవ్ ,రామసహాయం శ్రీనివాస్ రెడ్డి,సురం శంకర్ ,చాంద్ పాషా,జహంగీర్ ,బోసాని పవన్ ,శంకర్ అన్న , మహేందర్ ,మందపాటి శ్రీనివాస్ రెడ్డి,మద్దురి శ్రీనివాస్ మనీష్ ,ఆలే రమేష్ ,రామచంద్రా చారీ, సాలార్ , మహేం దర్, సాగర్,కుర్న లక్ష్మి ,మంజుల ,లక్ష్మి ,మారుతీ ,మున్న ,ఆపిల్ శ్రీనివాస్ పాల్గోన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరానికి అనుసరణీయం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరాలకు అనుసరణీయమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.

చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని.. పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు కట్టపైన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో జరిగినసాయుధ రైతాంగ పోరాటంలో ఐలమ్మ కీలక పాత్ర పోషించారని అన్నారు. నేటి తరానికి వారి చరిత్రను తెలిపేలా మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఐలమ్మ స్ఫూర్తితోనే తెలంగాణ ఉద్యమం సాగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, రజక సంఘం అధ్యక్షులు మహేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



## బిసి కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్‌ని కలిసిన తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ గౌడ్

హైదరాబాద్: సెప్టెంబర్ 10బీ(వాయిస్ టూ డే) తెలంగాణ బిసి కమిషన్ చైర్మన్ గా నూతనంగా నియమితులను గోపిశెట్టి నిరంజన్ ని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులు మాజీ గ్రంథాలయ చైర్మన్ సామ కృష్ణారెడ్డి, మాజీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మెంబర్ సీతారామరాజు, చంద్రాయన్ గుట్ట మాజీ ఎమ్మెల్యే కాంటెస్ట్ అభ్యర్థి గోపిశెట్టి ఆనంద్, కాంగ్రెస్ నాయకులు ఆర్కే సుభాష్, సంజయ్ రాజు తదితర నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో వెనుకబడిన సాధికారత, సంక్షేమం కోసం, బలహీన వర్గాల బీసీ కులాలకు చెందిన వారి జీవన ప్రయాణాల్లో మార్పులు, తేవాల్సిన అవసరం నీ పైన ఉందని అన్నారు. బిసి కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ సనుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వం నాపై పెట్టిన బాధ్యతను తూచా తప్పకుండా నిర్వహిస్తామని అన్నారు.

సమగ్ర కులగణన, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం ఆర్మూర్ పట్టణంలోని ఎన్.ఆర్.గార్డెన్స్ లో "బీసీల సదస్సు"

ఆర్మూర్ పట్టణంలోని ఎన్.ఆర్.గార్డెన్స్ లో బీసీ జనసభ అధ్యక్షుడు రాజారామ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన "బీసీల సదస్సు".

ముఖ్య అతిథులుగా హాజరైన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు, ఆర్.కృష్ణయ్య, రిటైర్డ్ IAS అధికారి టి.చిరంజీవులు.

"బీసీలు సదస్సు"కు హాజరైన హిందూ బీసీ మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వరులు, సోషల్ జస్టిస్ పార్టీ జాతీయ కన్వీనర్ పిడికిలి రాజు, టి జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణ, తెలంగాణ బీసీ విద్యార్థి యువజన సంఘం యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనంతుల రామ్మూర్తి గౌడ్, ఓబిసి జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ అవ్వారు వేణు కుమార్,



అంబేద్కర్ ఆజాదీ సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు కొంగర నరహరి, వివిధ కుల సంఘాలు, బీసీ సంఘాలు పార్టీల ప్రజాప్రతినిధులు.



## టీబీ విముక్త మున్సిపాలిటీల అమలుపై సమీక్ష సమావేశం

### కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ అమర్ సింగ్,కమిషనర్ త్రిలేశ్వరరావు

వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 10 మేడిపల్లి : టీబీ విముక్త మున్సిపాలిటీల ప్రాజెక్టులో భాగంగా తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కలిసి చేపట్టిన స్వస్థ నగరం నమూనా కార్యక్రమం అమలుపై మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో సమావేశం జరిగింది. ప్రతినిధి WHO ప్రతినిధులు డా. మహేశ్, డా. స్నేహ, McCan ఏజెన్సీ ప్రతినిధులు సురేష్, అంకిత్, పిర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్, మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర్ రావు తో చర్చించారు.టీబీ వ్యాప్తిని మూడింట ఒక వంతుకు తగ్గించడం, టీబీ సంబంధ కారణాలతో మరణాలను, వ్యాధి బాధితులు చికిత్స కోసం వెచ్చించే ఖర్చును తగ్గించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యాలు. మూడేళ్ల పాటు పీర్జాదిగూడ, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లు, పోచారం మున్సిపాలిటీలో ఈ నమూనా కార్యక్రమం అమలు చేస్తారు. టీబీ వ్యాధి పెరగడానికి సామాజిక అంశాలు ప్రధానంగా ప్రభావం చూపే పట్టణ ప్రాంతాల్లో దీనిని నిర్మూలించడానికి, టీబీ విముక్త మున్సిపాలిటీలుగా మార్చడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుంది అని తెలియజేశారు.



## ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా శోభయాత్ర

### ముఖ్య అతిథిగా విచ్చేసిన తోటకూర వజ్రేష్ యాదవ్

వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 10 బోడుప్పల్ : మంగళవారం వినాయక చవితి శోభయాత్ర ఉత్సవాలలో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేడిపల్లి ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ శోభయాత్ర ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, హాజరై ప్రత్యేక పూజలు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అమర్ సింగ్,పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి,డిప్యూటీ మేయర్ శివ కుమార్ గౌడ్,పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి కార్పొరేటర్ రవీందర్,కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పల్ కార్పొరేటర్ మంద ముల్ల రజిత పరమేశ్వర్ రెడ్డి రాఘవేంద్ర నగర్‌లో వినాయకుడి వద్ద ప్రత్యేక పూజలు

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ డివిజన్ పరిధిలోని వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రాఘవేంద్ర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అద్వర్యంలో సాయి బాబా కాలనీ కాంగ్రెస్ నాయకుడు జంగారెడ్డి అద్వర్యం లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి సందర్శించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర నగర్ కాలనీ అధ్యక్షులు బూత్కూరి రాజు గౌడ్,తుమల్ల దేవి రెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి ,బొంగు రమేష్ గౌడ్,కోణం మనోహర్ కోణం వెంకటేష్ ,ఎస్ నవీన్ ,ప్రవీణ్ ,కె శ్రీనివా,స్ బిక్కుమల్ల అశోక్ గుప్తా ,ప్రమోద,చింటు ,బాబీ ,మోహన్ రెడ్డి ,రవీందర్ రెడ్డి, మమత ,రమ్య ,పాల్గొన్నారు.



## టీపీసీసీ నూతన అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కి శుభాకాంక్షలు తెలిపిన కాట శ్రీనివాస్ గౌడ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా నియమితులైన మహేష్ కుమార్ గౌడ్ కి పటాన్ చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భుజం కండరాలు దెబ్బతింటే - ఆర్థో స్కోపి, ఎండోస్కోపీ విధానాలతో ఆధునిక చికిత్సలు: డాక్టర్ చంద్రశేఖర్

### కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్‌లో భుజం గాయాలు ఫ్రాక్చర్స్ పై వర్క్ షాప్

హైదారాబాద్ : సెప్టెంబర్ 10బీ( వాయిస్ టూ డే): ఆర్థోపెడిక్ రంగంలో వస్తున్న ఆధునిక వైద్య విధానాలను ఎప్పటికప్పుడు అందిపిచ్చుకుంటూ ముందుకు వెళ్లడంతో పాటు భుజం గాయాలు, ఫ్రాక్చర్స్, కండరాలు దెబ్బ తినడం, ఫ్రొజన్ షోల్డర్ వంటి సమస్యలకు ఆధునిక శాస్త్ర చికిత్స పద్ధతులు ఆర్థో స్కోపి ఎండోస్కోపీ విధానాలతో సరి చేయవచ్చని కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ చీఫ్ ఆఫ్ షోల్డర్ సర్జన్ డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు.

మంగళవారం బేగంపేటలోని కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ లో సన్ షైన్ బోన్ అండ్ జాయింట్ ఇన్సిట్యూట్ ఆధ్వర్యంలో షోల్డర్ సమస్యలకు ఆధునిక శాస్త్ర చికిత్సలు అనే అంశంపై లైవ్ సర్జరీ తో పాటు వర్క్ షాప్ ను నిర్వహించారు. కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ చీఫ్ ఆఫ్ షోల్డర్ సర్జన్ డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ



సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ భుజాలకు సంబంధించి ఫ్రోజన్ షోల్డర్, కండరాల గాయాలు, ఫ్రాక్చర్స్, రొటేట్ కప్ మజిల్స్ దెబ్బతినడం వంటి సమస్యలను ఆధునిక శాస్త్ర చికిత్స విధానాలైన ఆర్తోస్కోపీ, ఎండోస్కోపీ విధానాలతో సరి చేయవచ్చని తెలిపారు. ఈ శస్త్ర చికిత్స విధానాల వల్ల వెంటనే కోల్పోవడంతో పాటు తిరిగి స్పోర్ట్స్ ఆడేందుకు కూడా ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. ఆధునిక టెక్నాలజీ తో శాస్త్ర చికిత్సకు ముందే పేషెంట్ ప్లానింగ్ టెక్నాలజీ ద్వారా ఏ సైజు జాయింట్ వేయాలనే విషయాలను ముందుగానే నిర్ధారించుకునే అవకాశాలు కూడా ఈ టెక్నాలజీ ఆధారంగా అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఈ ఆధునిక శాస్త్ర చికిత్స విధానాలను శాస్త్ర చికిత్స నిప్పులకు తెలియజేసేందుకు వర్క్ షాప్ ను నిర్వహించినట్లు డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు.

ఈ సందర్భంగా ఆస్ట్రేలియా, బ్రిస్ బేయిన్ కు చెందిన షోల్డర్ సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్ ఆసీస్ గుప్తా ప్రత్యేకంగా హాజరయ్యారు. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన డాక్టర్ ఆసీస్ గుప్తా భుజం నొప్పి నిర్వహణ భుజం గాయాలు శాస్త్ర చికిత్సలు వంటి కీలక అంశాలపై ప్రసంగించారు. వర్క్ షాప్ లో భాగంగా సర్జరీ చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ సన్ షైన్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్, కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ అండ్ ఆర్థో స్కోపి సర్జన్ డాక్టర్ కుషాల్, తెలంగాణ ఆంధ్రప్రదేశ్ లో నుంచి 80 మంది శాస్త్ర చికిత్స నిపుణులు పాల్గొన్నారు.



## ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం

సుప్రసిద్ధ మృదంగ విద్వాంసులు ఎల్లా వెంకటేశ్వరరావును శ్రీవాణీగిరిజా సంగీత నాటక కళాసమితి ఈనెల 14 వతేదీన ఘనంగా సన్మానించనుంది. ఆ రోజు సాయంత్రం ఆరు గంటలకు నాంపల్లిలోని తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా కోరుతూ కళాసమితి అధ్యక్షులు చల్లగాలి (ప్రతికంఠం)వెంకటరాజు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ లను ఆహ్వానించారు

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మృదంగ విద్వాంసులు పద్మశ్రీ డాక్టర్ ఎల్లా వెంకటేశ్వరరావు-త్రిమూర్తులమ్మ సహస్రచంద్రదర్శన మహోత్సవం సందర్భంగా వారిని ఘనంగా సన్మానించనున్నట్లు వెంకటరాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి తాను ఆహ్వానించగా ఎంపీ రవిచంద్ర, మాజీ ఎంపీ లింగయ్య యాదవ్ లు సానుకూలంగా స్పందించారని ఆయన చెప్పారు



## ఆదిభట్లలో బిజెపి సభ్యత్వ నమోదు ప్రారంభం

### మున్సిపాలిటీ అధ్యక్షులు శిగవీరస్వామి గౌడ్

ఇబ్రహీంపట్నం: సెప్టెంబర్10 (వాయిస్ టుడే) ఆదిభట్ల మున్సిపాలిటీలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన బిజెపి అధ్యక్షులు ఆదిభట్ల మున్సిపాలిటీ శిగవీరస్వామి గౌడ్. మంగళవారం ఆదిభట్ల మున్సిపాలిటీలోని కొంగరకలాన్ బూత్ అధ్యక్షులు రామగళ్ళ నరసింహ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆదిభట్ల మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు శిగ వీరస్వామి గౌడ్. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాల పునాదుల మీద ఏర్పడినటువంటి పార్టీ, సిద్ధాంతాల ఆధారంగానే ప్రజలను ఆకర్షిస్తూ, ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించింది. దేశం కోసం, ధర్మం కోసం పని చేస్తున్నటువంటి ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ. భారత ప్రధాని నరేంద్ర మోడీ వికాస్ భారత్ 2047 వరకు ప్రపంచంలో భారతదేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకురావడానికి నరేంద్ర మోడీ సంకల్పించడం జరిగిందన్నారు. మనమంతా బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు చేసుకొని భారత ప్రధాని నరేంద్ర మోడీకి బాసటగా నిలవాలని కోరారు. ఆదిభట్ల మున్సిపాలిటీ బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టవలసిందిగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పండాల లక్ష్మీపతి గౌడ్, రంగారెడ్డి జిల్లా మీడియా కన్వీనర్ ఉడుతల అశోక్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గుడిదేవుని సతీష్ గౌడ్, గీత సెల్ కన్వీనర్ యాదయ్య గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ భరత్, నరేందర్, రమేష్, నరసింహ, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## యూనివర్సిటీలకు వీ సీలను నియమించాలని పోస్ట్ కార్డ్ ఉద్యమం

### గవర్నర్‌కు లేఖలు రాసిన విద్యార్థి సేన

సికింద్రాబాద్, సెప్టెంబర్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ యూనివర్సిటీలకు వైస్ ఛాన్సర్ లను నియమించి, వర్సిటీలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు టీకే శివప్రసాద్ రాష్ట్ర గవర్నర్ కి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద విద్యార్థి సేన ఆధ్వర్యంలో గవర్నర్ కు లేఖలు రాస్తూ పోస్ట్ కార్డు ఉద్యమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయని పేర్కొన్నారు.యూనివర్సిటీలలో సరిపడా బోధన , బోధనేతర సిబ్బంది లేరని చెప్పారు. సిబ్బంది కొరత కారణంగా ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థులు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీలకు వీసి లను నియమించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందని ప్రశ్నించారు. తక్షణమే అన్ని ప్రభుత్వ యూనివర్సిటీలకు వీసి లను నియమించి, బోధన బోధనేతర సిబ్బందిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీల పట్ల ప్రత్యేక చొరవ చూపించి సరిపడా నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో విద్యార్థి సేన ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షులు భాస్కర్, నరేంద్ర, శ్రీనివాస్, సాయితేజ, మోహన్ రెడ్డి, సంధ్య, సుజాత, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రుల సందర్భంగా గణేష్ మండపానికి విచ్చేసిన బాబా ఫసియుద్దీన్



జూబ్లీహిల్స్ 10 సెప్టెంబర్ (వాయిస్ టుడే) బోరబండ రాజ్ నగర్ బస్తి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన వినాయకునికి రాము తెలంగాణ రాష్ట్ర రాజధాని గ్రేటర్ హైదరాబాద్ మాజీ డిప్యూటీ మేయర్ ప్రస్తుత బోరబండ కార్పొరేటర్ బాబా ఫసివుద్దీన్ క కార్యక్రమానికి విచ్చేసి.. అన్నదాన కార్యక్రమం లో పాల్గొని పూజా కార్యక్రమాల్ని విజయవంతం చేశారు. . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నరసింహ. కాసుల మహేష్. రామకృష్ణ యాదవ్..భూపతిరెడ్డి శంకర్..జీవన్ నాయక్ .కార్యకర్తలు పాల్గొన్నారు.



## మేడ్చల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్

సికింద్రాబాద్, సెప్టెంబర్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి): మేడ్చల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్స్ ట్రాన్స్ఫర్ అయి మూడు నెలలు గడుస్తున్నా ఆ ఖాళీ స్థానాల్ను భర్తీ చేయకపోవడంతో పాఠాలు బోధించడానికి గురువులు లేక విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని వెంటనే ఖాళీలను భర్తీ చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. మంగళవారం రోజు ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించి కళాశాల ప్రిన్సిపాల్ లకు వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ..విద్యా సంవత్సరం ప్రారంభం నుండి లెక్చరర్స్ ట్రాన్స్ఫర్ చేయించుకుని వెళ్లిపోయారని మూడు నాలుగు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు లెక్చరర్స్ ని జూనియర్ కళాశాలలో చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారనీ, పాఠాలు బోధించే గురువులు లేని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్స్ తీసుకున్నామా అని విద్యార్థులు గందర గోళంలో ఉన్నార న్నారు. విద్యార్థులకు పరీక్షలు సమయం వస్తుందనీ, వాళ్ళు ఇప్పటివరకు ఒక సబ్జెక్టు సిలబస్ అవ్వలేదనీ విద్యార్థులు పరీక్షల్లో ఏమి రాయాలని ప్రశ్నించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేద,బడుగు, బలహీన విద్యార్థులు అడ్మిషన్ తీసుకొని బాగా చదువుకోవాలని ఎన్నో కలలు కంటే, విద్యార్థినీ, విద్యార్థుల కలలు కలగానే మిగిలిపోయేట్టు కనిపిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చరర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందన్నారు. ఖాళీల్ని వెంటనే భర్తీ చేయకపోతే చలో సెక్రటేరియట్ నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కిరణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు సుమన్, బాబు, శ్రీకాంత్, రమేష్, అరవింద్, పవన్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రశాంతంగా టీజీ సెట్ - 2024 పరీక్షలు ప్రారంభం

సికింద్రాబాద్, సెప్టెంబర్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్, లెక్చరర్ పోస్టులకు అర్హత సాధించేందుకు నిర్వహించే టీజీ సెట్ - 2024 పరీక్షలు మంగళవారం ప్రారంభమయ్యాయి. రోజూ రెండు సెషన్లలో మూడు రోజుల పాటు ఈ పరీక్షలు జరుగనున్నాయి. ఈ పరీక్ష ప్రశ్నాపత్రం సెట్ను రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొఫెసర్ ఆర్. లింబాద్రి. ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ లు విడుదల చేశారు. మొత్తం ఈ పరీక్షలకు 33,764 మంది దరఖాస్తు చేసుకున్నారని సెట్ మెంబర్ సెక్రెటరీ ప్రొఫెసర్ నరేశడ్డి తెలిపారు. పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 24 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్, యూజీసీ డీన్ ప్రొఫెసర్ మల్లేశం, ఓఎస్టీ ప్రొఫెసర్ రెడ్యానాయక్, ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ శ్రీనగేశ్, డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి, ప్రొఫెసర్లు సయీదా తలత్ సుల్తానా, కరుణసాగర్, చెన్నప్ప, టీజీ సెట్ మాజీ మెంబర్ సెక్రెటరీలు ప్రొఫెసర్ రాజేశ్వర్రెడ్డి, ప్రొఫెసర్ నకులారెడ్డి, ప్రొఫెసర్ యాదగిరిస్వామి, ప్రొఫెసర్ యాదవరావు, ప్రొఫెసర్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 25న మత్స్యకారుల రాష్ట్ర సదస్సు

### గోడ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి

**హలో... మత్స్యకార చలో ఇబ్రహీంపట్నం**

**టీఎంకేఎంకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా పిలుపు**

**చెరువులు కుంటలు, కబ్జాలు, కాలుష్యం నుండి కాపాడాలి,**

**మత్స్య వృత్తి రక్షణ, ఉపాధి జీవిత భద్రత కల్పించాలి**



ఇబ్రహీంపట్నం: సెప్టెంబర్10 (వాయిస్ టుడే) ఈనెల 25న మత్స్యకారుల రాష్ట్ర సదస్సు ఇబ్రహీంపట్నం కేంద్రంలోని ఎన్ఆర్ గార్డెన్ లో నిర్వహిస్తున్న సందర్భంగా గోడ పత్రికను మంగళవారం ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, తొర్రురులోని క్యాంప్ కార్యాలయంలో మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా, జిల్లా అధ్యక్షులు చనమోని శంకర్, ముదిరాజ్ సంఘం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి కావాలి నర్సింహ్మా, మత్స్యకార నాయకులతో కలిసి ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతు ఇబ్రహీంపట్నంలో నిర్వహిస్తున్న మత్స్యకారుల రాష్ట్ర సదస్సు జయప్రదంగా జరగాలని ఆకాంక్షిస్తున్నాని, అదే విధంగా మత్స్యకారులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందని, ఉచిత చేప పిల్లలు పంపిణీ చేయడం జరుగుతుందని, మిగితా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. హైడ్రా ద్వారా ఎక్కడైనా చెరువులు, కుంటలు, నాలాలు కబ్జాకు గురైతే వాటిని పునరుద్ధరణ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘ నాయకులు, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శ్రీ గణేష్ గణనాథునికి ప్రత్యేక పూజలు

వాయిస్ టుడే: సెప్టెంబర్ 10 (కంటోన్మెంట్ ప్రతినిధి): గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని నేడు కంటోన్మెంట్ లోని వివిధ గణేష్ మండపాల వద్ద జరిగిన పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేష్ మహారాజ్ ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ తెలిపారు.అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని తానే స్వయంగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా శ్రీగణేష్ మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో బల్వంత్ రెడ్డి , అరుణ్ యాదవ్, బద్రినాథ్ యాదవ్ , సంతోష్ యాదవ్ ,నగేష్ యాదవ్, సదానంద్ గౌడ్ , తేజ్ పాల్ కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల భవిష్యత్తే మా ప్రధాన లక్ష్యం

### ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



తుర్కయాంజాల్: సెప్టెంబర్10 (వాయిస్ టుడే) మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూర్ గ్రామంలో ప్రభుత్వ మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలోని మౌలిక వసతులు, విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల కొరత, తరగతి గదుల నిర్మాణ విషయమై డిఈఓతో ఫోన్ లో మాట్లాడడం జరిగింది. పాఠశాల పరిశుభ్రతపై పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని స్థానిక మున్సిపల్ కమీషనర్ అమరేందర్ రెడ్డికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అనంతరం స్థానిక ఎల్లమ్మ గుడి ప్రాంగణంలోని వినాయక మండపంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని అన్న దాన కార్యక్రమాన్ని ప్రారంభించి, విద్యార్థులకు స్వయంగా ఎమ్మెల్యే వడ్డించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నక్క శివలింగంగౌడ్, తొర్రూర్ గ్రామ యువకులు ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి

## జిల్లా కార్యాలయంలో ఐలమ్మకు ఘన నివాళి కలెక్టర్ శశాంక



రంగారెడ్డిజిల్లా/ఇబ్రహీంపట్నం: సెప్టెంబర్10 (వాయిస్ టుడే) భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత చాకలి ఐలమ్మ అని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. మంగళవారం వీరనారి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయంలో బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాటంలో వీరవనితగా గుర్తింపు పొందిన ఐలమ్మ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించి 2022 సెప్టెంబరు 22న ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. క్రిష్టాపురం గ్రామం, రాయపర్తి మండలం, వరంగల్ జిల్లాలో జన్మించిందని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ భూమినాది, పండించిన పంటనాది, తీసుకెళ్లడానికి దొరెవ్వడు, నా ప్రాణం పోయాకే ఈ పంట, భూమి మీరు దక్కించుకోగలరు, అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రెట్కతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ అని అన్నారు. 1940-44 మధ్య కాలంలో విసూ్నర్ లో దేశ్ ముఖ్, రజాకర్ల అరాచకాలపై ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టిందని తెలిపారు. ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ 10సెప్టెంబర్1985న అనారోగ్యంతో మరణించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి కేశవ్ రామ్, రజక సంఘం ప్రెసిడెంట్ ఎ. ఆంజనేయులు, జిల్లా రజక సంఘం ప్రెసిడెంట్ ఎమ్. అజయ్, బి. సి. ఫ్రంట్ ఛైర్మన్ మల్లేష్ యాదవ్, ఆదిభట్ల మున్సిపల్ ఛైర్మన్ నిరంజన్ రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఫార్మసీ విద్యార్థులకు గీతమ్‌లో ఉత్తేజకర పోటీలు

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: ప్రపంచ ఫార్మసిస్ట్ ల దినోత్సవం- 2024 (ఈనెల 25న) పురస్కరించుకుని ఫార్మసీ విద్యార్థుల కోసం. ఆకర్షణీయమైన పోటీలను నిర్వహించాలని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ సంకల్పించింది. ఈ పోటీలలో వ్యాస రచన, పోస్టర్ ప్రదర్శన, మౌఖిక ప్రదర్శన, క్విజ్ వంటివి ఉంటాయని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య అవసరాలను తీర్చడంలో ఫార్మసిస్టులు కీలక భూమిక పోషిస్తున్న విషయాన్ని ప్రస్ఫుటం చేసే లక్ష్యంతో వీటిని నిర్వహిస్తున్నట్టు ఆయన చెప్పారు. గుర్తింపు పొందిన పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల ఫార్మసీ విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనవచ్చని డాక్టర్ శివకుమార్ తెలియజేశారు. వ్యాస రచన పోటీలలో పాల్గొనేవారు ప్రపంచ ఆరోగ్య సంరక్షణలో ఫార్మసిస్టుల పాత్ర, టెలిఫార్మసీ వంటి అంశాలను ఎంపిక చేసుకోవచ్చన్నారు. సురక్షితమైన ఔషధ వినియోగ పద్ధతులు, గ్రామీణ ఆరోగ్యంలో అంతరాన్ని తగ్గించడం, మానసిక ఆరోగ్యానికి ప్రపంచ సహకారం వంటి విషయాలపై పోస్టర్ ప్రదర్శనను రూపొందించవచ్చని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య విధానం, ఇతర సంబంధిత రంగాలలో ఫార్మసిస్టుల నాయకత్వంపై మౌఖిక ప్రదర్శన చేయొచ్చన్నారు, ముగ్గురు లేదా నలుగురు జట్టుగా (విడివిడిగా పేర్లు. నమోదు చేసుకోవాలి) గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో ప్రత్యక్షంగా నిర్వహించే క్విజ్ పోటీలలో పాల్గొనాలని చెప్పాడు. ఆసక్తి గల ఫార్మసీ విద్యార్థులు తను ఎంట్రీలను %స్త్రజూ్యఖిబిష్ట్రఎఎఏస్త్రఙ్ఖుఎ.ఱఅ% ఈ-మెయిల్ ద్వారా సమర్పించాలని, విజేతలకు ఉత్తేజకర బహుమతులు, అవార్డులను ప్రదానం చేస్తామని ప్రొఫెసర్ శివకుమార్ పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం విద్యార్థి సమన్వయకర్తలను (7330 778 199 లేదా 89777 14744) సంప్రదించాలని సూచించారు.ం

## మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్ శ్రీనివాస్





తొర్రూర్ సెప్టెంబర్ 10 వాయిస్ టూడే: తొర్రూర్ పట్టణం లో ఈ రోజు ఉదయం ఆడ పిల్ల పుట్టిందని నిర్లక్ష్యం తో హాస్పిటల్ కి కూడ తీసుకెళ్ల కుండ నిర్లక్ష్యం చేస్తున్నారని పిహెచ్ సి డాక్టర్ చెప్ప గా వారు ఎక్కడున్నారో తెలుసు కొని వర్షం లో కూడ వారి తో పాటు గా ఉండి పాప కి ప్రైవేట్ పిల్లల హాస్పిటల్ లో చూపించి పాప బరువు తక్కువ గా ఉందని చెప్ప గా ప్రైమరీ మెడికల్ చెక్ అప్ తర్వాత పాపకి కొత్త బట్టలు కొని వేసి తల్లిదండ్రుల కు కౌన్సిలింగ్ చేసి మంచి వైద్యం కోసం అంబులెన్స్ లో వరంగల్ లోని సికెఎం హాస్పిటల్ కి పంపడం జరిగింది.

## సిపిఎం పార్టీ నాయకత్వంలో యూసఫ్ గూడా సర్కిల్ 19 డిఎంసిని కలిసి వారి దుకాణాలు అక్కడే ఉండేటట్లు చర్యలు వెంటనే తీసుకోవాలని వినతి పత్రం




జూబ్లీహిల్స్ 10 సెప్టెంబర్( వాయిస్ టుడే): రహమత్ నగర్ డివిజన్ ఎస్పి ఆర్ హిల్స్ దగ్గర నిన్న జిహెచ్ఎంసి పోలీస్ డిపార్ట్మెంట్ చిన్నచిన్న వీధి వ్యాపారస్తుల మీద జెసిబి లాంటి పరికరాలు తీసుకొచ్చి తమ ప్రతాపం హైడ్రా అధికారుల వలె చూపించారని గత పది సంవత్సరముల నుంచి వాళ్ళు అక్కడే చిన్న చిన్న టీ దుకాణాలు పాన్ షాపులు బజ్జీ దుకాణం పూలమ్మే దుకాణం పెట్టుకొని తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని జిహెచ్ఎంసి వారు వాళ్ళకి ఐడి కార్డులు కూడా ఇచ్చారని నిన్న అకస్మాత్తుగాపై రెండు డిపార్ట్మెంట్లు వాళ్ళు వచ్చి వారి దుకాణాలు తీసివేశారని మంగళవారం రోజు సిపిఎం పార్టీ నాయకత్వంలో యూసఫ్ గూడా సర్కిల్ 19 డిఎంసి గారిని కలిసి వారి దుకాణాలు అక్కడే ఉండేటట్లు చర్యలు వెంటనే తీసుకోవాలని కోరడం జరిగింది.

ఈ సందర్భంగా డి ఎం సి స్పందిస్తూ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ని కలిసి మాట్లాడమని చెప్పారని సిపిఎం నాయకులు టీ సాయి శేషగిరి రావు తెలియజేశారు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ స్పందిస్తూ మేము మాకై జెసిబి తీసుకొచ్చి కొలగొట్టలేదని పోలీసు వారు సహాయం చేయమంటే చేయటానికి మాత్రమే వచ్చామని నెపమంతా పోలీసుల మీద నెట్టారు అసలు జెసిబి అక్కడ కూలగొట్టడం కోసం రాలేదని వేరే చోటకి వెళుతుంటే పోలీసులు రిక్వెస్ట్ చేస్తే మాత్రమే అక్కడికి వచ్చామని తెలిపారు..సాయి శేషగిరిరావు మాట్లాడుతూ గత పది సంవత్సరముల నుంచి వినాయకుడి విగ్రహాలకు ఈ చిన్న వ్యాపారస్తుల దుకాణాలు ఎప్పుడు కూడా అడ్డుగా లేవని ఈ సంవత్సరం ఎలా అడ్డుగా వస్తాయని ప్రశ్నించారు టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా మాకు ఇటువంటి చర్యలు ఎదురు కాలేదని మేము ఓట్లు వేసి గెలిపించిన కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చినాక మా మీదే ఈ చర్యలు తీసుకోవడం మా నోటి కాడ మట్టి కొట్టడమేమని అక్కడ బాధితులైన చిన్న వ్యాపారస్తులు తెలిపారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏది ఏమైనా అక్కడే మరల దుకాణాలు పెట్టుకునే దానికి అవకాశం కల్పించకపోతే జిహెచ్ఎంసి అధికారుల మీద పోలీస్ డిపార్ట్మెంట్ మీద కూడా పోరాటాలు చేయాల్సిన పరిస్థితి వస్తుందని అధికారులను హెచ్చరించారు పేదల మీద ప్రతాపం చూపెట్టవద్దని కోరారు ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకుడు జాకటి స్వామి లక్ష్మణ్ భాగ్యరాజ్ దేవదాస్ బాలయ్య గాబ్రియల్ చిట్టి సత్యనారాయణ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## దంతాలపల్లికి నూతన తహాశీల్దార్



దంతాలపల్లి సెప్టెంబర్10(వాయిస్ టుడే):- దంతాలపల్లి మండల కేంద్రంలో ని మండల తహాశీల్దార్ కార్యాలయంలో గత నెలలో పదవి విరమణ పొంది వెళ్లిపోయిన శ్రీనివాస రావు స్థానంలో మంగళవారం నాడు నూతనంగా కాటం చంద్ర రాజేశ్వర్ నూతన తహాశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరిస్తూ అందరికి అందుబాటులో ఉంటాను అని అందరూ సహకరించాలని కోరారు.

# కామ్రేడ్ ముద్దం చెన్న కృష్ణారెడ్డి మరణం సిపిఐ పార్టీకి తీరని లోటు

## కామ్రేడ్ బి విజయసారధి సిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి



తొర్రూర్ సెప్టెంబర్ 10 వాయిస్ టూడే: తొర్రూర్ మండలం అమ్మాపురము గ్రామము లో భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) సీనియర్ నాయకులు కామ్రేడ్ ముద్దం చెన్నకృష్ణారెడ్డి మరణించిన సందర్భం గా భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు మాట్లాడుతూ., అమ్మాపురము గ్రామ సిపిఐ సీనియర్ నాయకులు,సుదీర్ఘ కాలం గ్రామ కార్యదర్శి గా పని చేసే గ్రామము లో కమ్యూనిస్ట్ పార్టీ ని బలో పేతం చేసినకామ్రేడ్.ముద్దం చెన్నకృష్ణారెడ్డి భారత కమ్యూనిస్ట్ పార్టీ ని నిర్మించడం లో ప్రముఖ పాత్ర వహించారని చెప్పారు.భారత కమ్యూనిస్ట్ పార్టీ గ్రామ కార్యదర్శి గా,మండల సమితి సభ్యులు గా పేరు ప్రఖ్యాత ల ను సంపాదించు కున్నారని వారి కుటుంబం భారత కమ్యూనిస్ట్ పార్టీ కి ఎంత గానో సేవ లు అందించారని అలాంటి నికార్సైన కామ్రేడ్ లు పోగొట్టు కోవడం భారత కమ్యూనిస్ట్ పార్టీ కి తీరనీ లోటని వారి ఆశయ సాధన తో ముందుకు సాగుతామని వారు తెలియ చేశారు.తొర్రూర్ మండలం లో అమ్మాపురము గ్రామము అంటేనే సిపిఐ పార్టీ కి పెట్టిన కోట గా ఉన్నటు వంటి గ్రామాల లో ఎం చెన్నకృష్ణారెడ్డి పార్టీ కి అందించిన సేవ లు మరువ రానివని,వారి కుటుంబ సభ్యుల కు ప్రగాఢ సానుభూతి ని తెలియ పరుస్తూ వారి కుటుంబాని కి సిపిఐ పార్టీ అండ దండలు అందిస్తుందని మనో ధైర్యం తో ఉండాలని తెలియ చేశారు.కార్యక్రమము లో సిపిఐ జిల్లా నాయకులు ఓమ బిక్షపతి, మారిపెల్లి వెంకన్న,సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్,గ్రామ మాజీ సర్పంచ్ లు గూడేల్లి ఐలయ్య, మామిళ్ళపల్లి రమేష్ గ్రామ కార్యదర్శి-బూరుగు.యాదగిరి,ఘణపురం లక్ష్మణ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా-నాయకులు, గూడెల్లి.ఎల్లయ్య, డిహెచ్ పిఎస్ నాయకులు, గ్రామ నాయకులు-పబ్బొజు.యాకాంతచారి, పంజాల పాపయ్య, సంకినేని.బిక్షం, కోటగిరి.కాంతం, కోటగిరి.కృష్ణ, బొమ్మెర.ఎల్లయ్య, పార్టీనాయకులు, సానుభూతి పరులు, తదితరులు పాల్గొన్నారు



## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త గా ఉండాలి

### డియం & హెచ్ఓ డాక్టర్ వెంకటరమణ

వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 10: నగరంలోని కాశిబుగ్గ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కాజిపేట వెంకటరమణ మంగళవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేసి పట్టణ ఆరోగ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అమలవుతున్న ఆరోగ్య కార్యక్రమాలను పరిశీలించారు.

అదేవిధంగా సిబ్బందితో సమావేశమై అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలను అందించాలని కోరారు. ప్రస్తుతం వర్షాలు విస్తృతంగా కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని దీనికిగాను పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్య శిబిరాలు నిర్వహించి వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం కాశిబుగ్గ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నమోదైన డెంగ్యూ వ్యాధిగ్రస్తుని ఇంటిని క్షేత్రస్థాయిలో పర్యటించి పలు సూచనలు చేశారు. వ్యాధిగ్రస్తుని ఇంటి ప్రాంతం పరిధిలో చేపడుతున్న ఆంటీ లార్వెల్ ఆపరేషన్ మరియు పైరిత్రం స్ప్రేను పరిశీలించారు. సాయంత్రం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది సహకారంతో ఫాగింగ్ చేయాలని సూచించారు.

వైద్య సిబ్బంది ఇంటింటి జ్వర సర్వే చేపట్టి జ్వర పిడుతుల నుండి రక్త నమూనాలు సేకరించి మందులను పంపిణీ చేయాలని తెలిపారు. అదేవిధంగా ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని మరియు కాచి చల్లా వడబోసిన నీటినే తాగాలని, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను తినకుండా తాజాగా చేసుకున్న వేడిగా ఉన్న పరిశుభ్రమైన ఆహార పదార్థాలను సేవించాలని తద్వారా సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఏఎంఓ మాడిశెట్టి శ్రీనివాస్, హెల్త్ సూపర్వైజర్ సదానందం, సి ఓ మోహన్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వరద బాధితులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### వరద బాధిత కుటుంబాని కి రూ.ఐదు లక్షల చెక్కు అందజేత పాలకుర్తి ఎంఎల్ఏ మామిడాల యశస్వినిరెడ్డి

తొర్రూర్ సెప్టెంబర్ 10 వాయిస్ టూడే: వరద బాధితుల కు అండ గా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని పాలకుర్తి ఎంఎల్ఏ మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మండలంలోని వెంకటాపురం గ్రామాని కి చెందిన గుండాల చిన్న నర్సయ్య ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రమాదవశాత్తు వరదలో పడి మృతి చెందారు.దీంతో రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబాని కి రూ.5 లక్షల నష్ట పరిహారాన్ని ప్రకటించడం తో మంగళవారం ఆ చెక్కు ను నర్సయ్య కుటుంబ సభ్యుల కు ఎంఎల్ఏ యశస్వినిరెడ్డి అంద జేశారు.ఈ సందర్భం గా ఎంఎల్ఏ యశస్వినిరెడ్డి మాట్లాడుతూ.,ఇటీవల కురిసిన భారీ వర్షాల కు నష్ట పోయిన బాధితుల ను కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలు గా ఆదు కుంటుందన్నారు. వరదల కారణంగా మృతి చెందిన ప్రతి ఒక్కరి కి రూ.ఐదు లక్ష ల నష్ట పరిహారాన్ని చెల్లించిందన్నారు.వర్షాల కారణం గా ఇండ్లు కూలి పోయిన ప్రతి ఒక్కరి కి ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందన్నారు.పంట నష్టం తో పాటు చని పోయిన పశువుల కు నష్ట పరిహారం అందిస్తామన్నారు.నష్ట పోయిన కుటుంబాల ను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదు కుంటుందన్నారు.నష్ట పోయిన రైతులు అధైర్య పడద్దని, ప్రతి ఒక్కరికి నష్ట పరిహారం అందిస్తామన్నారు.కార్యక్రమము లో తహశీల్దార్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమరాజశేఖర్, తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, తొర్రూర్ మాజీ సర్పంచ్ పెదగాని సోమయ్య, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, మేరుగు మల్లేశంగౌడ్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మొగుళ్ల లింగన్న గౌడ్,నాయకులు తోలుపునూరి వెంకన్న గండి.మల్లయ్య, తునికి.వెంకన్న, బానోత్.హుస్సేన్, బొలగాని.రమేష్, మద్దెల.చిన్నసురేష్,గుండాల.వెంకన్న,నాగార్జున,ఈశ్వర్ పాల్గొన్నారు.



## వరద నష్టాన్ని పరిశీలిస్తున్న ఏ డి ఏ రమావత్ రవి

వాయిస్ టుడేన్యూస్ చింతలపాలెం ప్రతినిధి: సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం చింతలపాలెం మండలం బుగ్గమాదరం వదినేపల్లి గ్రామాలను పరిశీలిస్తున్న ఏడీఏ రామ వత్ రవి. గత కొంతకాలంగా కురిసిన భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయిన రైతుల పంటలను పత్తి మిర్చి వరి. వర్షం వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయరని. మా వంతు కృషి చేస్తామని నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేస్తామని రైతు కళ్ళల్లో ఆనందం లేదని ఆయన మాట్లాడారు. ఈ పరిశీలనలో మండల వ్యవసాయ అధికారి శశాంక్. ఏ ఈ ఓ దుర్గ భవాని. రైతులు గోవిందు నాయుడు .అన్నపురెడ్డి బాల్ రెడ్డి .అన్నపురెడ్డి చిన్నపరెడ్డి. పాల్గొన్నారు.



## వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో పోరాడుదాం

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి

వాయిస్ టుడే న్యూస్ చింతలపాలెం ప్రతినిధి: సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం చింతలపాలెం మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 39 వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల వేసి నివాళులర్పిస్తున్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐలమ్మ పేదల కోసం కష్టజీవుల కోసం భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం దొరలకు వ్యతిరేకంగా బంధగీ అడుగుజాడల్లో విరోచితమైన పోరాటం నిర్వహించిన వీర నారి చాకలి ఐలమ్మ విసునూరు దేశ్ముకులను ఎదిరించి దొర గడిలను బద్దలు కొట్టి తన పంట పొలాలను కాపాడుకుని ప్రజల విముక్తి కోసం విరోచితమైన పోరాటం చేసినారు. సందర్భంగా తెలంగాణ ప్రాంతంలో పేదలకు 10 లక్షల ఎకరాలు భూ పంపిణీ చేయడం జరిగింది. ఈ స్ఫూర్తితో ఈ మండలంలో పేదలకు ప్రభుత్వ భూములు బంజరాయి. డి ఫారెస్ట్. పోరంబోకు. ప్రభుత్వ భూములు పేదల ప్రభుత్వం పంపిణీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని కోరినారు. సిపిఎం ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించడంలో అగ్రభాగాన ఉందన్నారు. ప్రభుత్వం ఈ మధ్యకాలంలో కురిసిన అకాల వర్షాలకు ప్రభుత్వం వెంటనే రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో. కందుల సుందర మల్లేశ్వర్ రెడ్డి. వట్టేపు సైదులు. జంగాల పుల్లయ్య. కారంగుల శీను. పూర్ణచంద్రరావు. పల్లె శ్రీనివాసరెడ్డి. కందుల భాస్కర్ రెడ్డి. జంగల్ మియా. పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మకు ఘన నివాళులు అర్పించిన బిజెపి శ్రేణులు

కరీంనగర్ సెప్టెంబర్ 10(వాయిస్ టుడే)చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం రోజున కరీంనగర్ బిజెపి శ్రేణులు పట్టణంలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకులు కొట్టే మురళీకృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ ఉప్పరపల్లి శ్రీనివాస్ లు మాట్లాడుతూభూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని దొరలు, దేశ్ముఖ్లు, రజాకార్లను గడగడ లాడించిన వీరనారి ఐలమ్మ అని కొనియాడారు . చాకలి ఐలమ్మ స్ఫూర్తినీ ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బాన్చెన్ కాల్మొక్త దొర అనే వారితో బందూకులు పట్టించిన వీరచరిత్ర ఐలమ్మ దని, ఆమె చూపిన తెగువ స్త్రీ జాతికి స్ఫూర్తిదాయకమన్నారు. ఐలమ్మ నివాళులర్పించారు. నాటి తరం ఐలమ్మ త్యాగాలు, తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను నేటి తరాలకు తెలియజేయడానికి పాఠ్యపుస్తకాలలో చేర్చాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బండ రమణారెడ్డి, నాగసముద్రం ప్రవీణ్ కుమార్, కరండ్ల మధుకర్, ఏన్నం ప్రకాష్ గుండారపు సంపత్, పొన్నాల రాము, ఇసపెల్లి మహేష్, కొల్లూరి రాజు, కొత్తకొండ వెంకట సాయి, తుర్తి శ్రీనివాస్ చిక్కులకిరణ్, భరత్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు..



## కరీంనగర్ - హసన్‌పర్తి కొత్త రైల్వేలేన్‌కు అనుమతి ఇవ్వండి

**ఉప్పల్ రైల్వే స్టేషన్‌ను అప్ గ్రేడ్ చేయండి**

**జమ్మికుంటలో దక్షిణ్ ఎక్స్ ప్రెస్ ఆగేలా ఆదేశించండి**

**రైల్వే మంత్రికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ లేఖ**

కరీంనగర్ సెప్టెంబర్ 10(వాయిస్ టుడే)కరీంనగర్ – హసన్ పర్తి కొత్త రైల్వే లేన్ ప్రాజెక్టు పూర్తి నివేదిక (డీపీఆర్) సిద్ధమైనందున నిర్మాణ పనులకు అనుమతి ఇవ్వాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కోరారు. ఢిల్లీలో అశ్వినీ వైష్ణవ్ ను కలిసిన బండి సంజయ్ ఈ మేరకు లేఖను అందజేశారు. కరీంనగర్ నుండి హసన్ పర్తి వరకు 61.8 కి.మీల మేరకు నిర్మించే కొత్త రైల్వే లేన్ కు రూ.1415 కోట్లు వ్యయం అవుతుందని, ఈ మేరకు డీపీఆర్ కూడా సిద్ధమైందని తెలిపారు. రైల్వే బోర్డులో ఈ అంశం పెండింగ్ లో ఉందని, తక్షణమే ఆమోదం తెలపాలని కోరారు. కొత్త రైల్వే లేన్ నిర్మాణం పూర్తయితే తన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని, కరీంనగర్ %–% వరంగల్ మధ్య వాణిజ్య కనెక్టివిటీ పెరిగి ఆర్థిక వృద్ధికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. దీంతోపాటు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ రైల్వే స్టేషన్ ను అప్ గ్రేడ్ చేయాలని, జమ్మికుంట స్టేషన్ వద్ద దక్షిణ ఎక్స్ ప్రెస్ రైలు ఆగేలా అధికారులను ఆదేశించాలని కోరుతూ రైల్వే మంత్రికి బండి సంజయ్ మరో లేఖ అందజేశారు. ఉప్పల్ స్టేషన్ అప్ గ్రేడ్ లో భాగంగా ప్లాట్ ఫాం, రైల్వే స్టేషన్ భవనాన్ని ఆధునీకరించాలని, కొత్త రైల్వే సేవలను ప్రవేశపెట్టాలని కోరారు. ప్రయాణీకుల రాకపోకలకు సంబంధించిన సౌకర్యాలన మెరుగుపర్చాలని, పార్కింగ్ ను విస్తరించాలని, సోలార్ ప్యానెళ్లను అమర్చాలని, టిక్కెట్ కౌంటర్, లగేజీ నిర్వహణ వ్యవస్థను మెరుగుపర్చాలని ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రజలకు ఎంతో మేలు కలిగించే ఉప్పల్ రైల్వే స్టేషన్ ఆధునీకరణకు సంబంధించి నిధులను వెంటనే మంజూరు చేయాలని విజప్తి చేశారు.

# తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌ని కలిసిన ఎన్ ఎస్ యు ఐ నాయకులు

జమ్మికుంట సెప్టెంబర్ 10 (వాయిస్ టుడే): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి కరీంనగర్ ఎన్ ఎస్ యు ఐ ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఇమ్రాన్ మరియు ఎన్ ఎస్ యు ఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పల్నాటి అభిలాష్ లు హృదయపూర్వక అభినందనలు తెలియజేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ డిగ్రీ చదువుతున్న సమయంలో విద్యార్థి దశలో ఎన్ఎస్యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా, జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా పని చేశాడు ఆ తరువాత పీసీసీ కార్యదర్శిగా, అధికార ప్రతినిధిగా, పీసీసీ ప్రధాన కార్యదర్శిగా2018 సెప్టెంబర్ 18న రాష్ట్ర ఎన్నికల కమిటీలో కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ కన్వీనర్‌గా 2021 జూన్ 26న పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా 2022 డిసెంబర్ 10న కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కార్యనిర్వాహక కమిటీలోప్రత్యేక ఆహ్వానితుడిగా, 2023 జూన్ 20న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీ–పీసీసీ) ఎన్నికల కమిటీలో సభ్యుడిగా నియమితులయ్యారు.



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎమ్మెల్సీగా ఎన్నుకోబడ్డారు. ఇలా ఎన్ ఎస్ యు ఐ నాయకుని హెూదా నుండి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా నియమితులయ్యారు. ఈరోజు దాదాపుగా 35 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీకి నమ్మకంగా పార్టీ ఆదేశాలను శిరసా వహిస్తూ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా కరుడుగట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకునిగా క్రమశిక్షణతో ఎల్లప్పుడూ పార్టీ సేవా కార్యక్రమాలు చేసుకుంటూ మరియు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల మీద ప్రజాగాళాన్ని వినిపించుకుంటూ ఎన్ని కష్టాలు వచ్చినా ఒకటే జెండా ఒకటే జెండాగా పనిచేసుకుంటూ ఉన్నందుకు మహేష్ కి మంచి గౌరవం దక్కిందని తెలియజేస్తున్నాము. మహేష్ కష్టాన్ని మరియు ఆయన నిబద్ధత నీ దృష్టిలో ఉంచుకొని పార్టీ అధిష్టానం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా నియమించడం ఆనందదాయకంగా ఉందని మరియు పార్టీలో నిజాయితీగా కష్టపడ్డ వ్యక్తులకి ఏనాటికైనా తగిన గుర్తింపు వస్తుందని ఇదే స్ఫూర్తిగా తీసుకొని యువత అందరూ ఉత్సాహంతో పని చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఇమ్రాన్, ఎన్ ఎస్ యు ఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పల్నాటి అభిలాష్, ఎన్ ఎస్ యు ఐ హుజురాబాద్ నియోజకవర్గ నాయకులు సమీర్, రాజేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## చిట్యాల(చాకలి) ఐలమ్మకు ఘన నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ సెప్టెంబర్ 10(వాయిస్ టుడే)తెలంగాణ వీర వనిత చిట్యాల (చాకలి) ఐలమ్మ వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఐలమ్మ చిత్రపటానికి కలెక్టర్ పమేలా సత్పతి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మను మహిళలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఐలమ్మ భూ పోరాటం ద్వారా ఎంతో మంది భూమిలేని పేదలకు భూమి పంపకాలు జరిగాయని గుర్తు చేశారు. మహిళ ధైర్య సాహసాలకు ఐలమ్మ ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారులు, పలువురు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.



## మహిళలంతా చాకలి ఐలమ్మ ధైర్యాన్ని పునికి పుచ్చుకోవాలి

హుజూరాబాద్ సెప్టెంబర్ 10 (వాయిస్ టుడే): నేటి సమాజంలో మహిళలంతా చాకలి ఐలమ్మ ధైర్యాన్ని పునికిపుచ్చుకోవాలని హుజురాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్ అన్నారు. మంగళవారం చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి పురస్కరించుకొని హుజురాబాద్లోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన వర్ధంతి కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. రజాకార్లకు దీటుగా ఆమె పోరాట పటిమ గొప్పదన్నారు. తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిందని కొనియాడారు. నాటి ఘడీల వ్యవస్థకు వ్యతిరేకంగా తెలంగాణలోని ఎంతోమందిని ఉద్యమం వైపు నడిపించిందని అన్నారు. అనంతరం చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రజక యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నిమ్మటూరి సాయికృష్ణ, కేదాసి శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, కొలిపాక శంకర్, సుంకరి, రాజమౌళి, కౌన్సిలర్లు తోట రాజేంద్రప్రసాద్, తాళ్లపల్లి శ్రీనివాస్, నల్ల సుమన్, ఇమ్రాన్, కొండ్ర నరేష్ పాల్గొన్నారు.

## ఎస్సై ఆరోగ్యాన్ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన అంతర్జాతీయ క్రీడాకారుడు అంబాల ప్రభాకర్ (ప్రభు)



జమ్మికుంట సెప్టెంబర్ 10 (వాయిస్ టుడే): జమ్మికుంట పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చిన జాతీయ క్రీడాకారులు ఎస్సై ఆరోగ్యాన్ని మర్యాద పూర్వకంగా పోలీస్ స్టేషన్ లో కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా. అంబాల ప్రభాకర్ (ప్రభు) మాట్లాడుతూ... మండలంలోని ప్రజలు ఎలాంటి శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా.. వివాదాలకు తావివ్వకుండా శాంతి భద్రతలు కాపాడుతూ, అన్యాయం జరిగిన ప్రజలు వస్తే వారి సమస్యను తెలుసుకొని తక్షణమే పరిష్కారం చూపాలని కోరారు. సబ్ ఇన్స్పెక్టర్ ఆరోగ్యం రాష్ట్ర జాతీయ క్రీడలలో పాల్గొని అత్యంత ప్రతిభను కనబరిచి ఆయన పుట్టిన నేలకు గొప్ప పేరు తీసుకువచ్చిన గొప్ప మానవతా వాది అని కొనియాడారు. ఆయన జమ్మికుంట పోలీస్ స్టేషన్కు రావడం ఈ ప్రాంతంలో ఉన్న క్రీడాకారులకు ఆదర్శమని తెలిపారు. జమ్మికుంట మండలంలో ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు (యువత) ఎలాంటి దురాలవాట్లకు అలవాటు పడకుండా తన క్రీడా నైపుణ్యాన్ని అందిస్తూ గొప్ప గొప్ప క్రీడాకారులను తయారు చేస్తూ ఈ ప్రాంతానికి గొప్ప పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు దొడ్డ కుమారస్వామి, దొడ్డే శ్రీనివాస్, మేకల శివ, నారాయణ, అంబాల శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుడు ఓదెల నరేష్ చేసినటువంటి సేవ

**జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్ సర్టిఫికెట్ అందుకున్న ఓదెల నరేష్ పలువురి హర్షం**



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 10: కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన ఒక నిరుపేద కుటుంబనికి చెందిన ఒక మధ్య తరగతి కుటుంబనికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ డిగ్రీ ఐటిఐ వరకు చదువుకున్నాడు . ఉద్యోగం కోసం నానా ఇబ్బందులు నానా అవస్థలు పడుతున్నాడు 2011 నుండి అనేక రకాల పోటీ పరీక్షలు రాసిన కానీ ఏనాడు విజయం దక్కలేదని కన్నీరు మున్నీరయ్యాడు 2016 నుండి అనేక రాకల సేవ కార్యక్రమలు చేస్తున్నాడు కళ్ళు లేని వాళ్లకు చేతులు లేని వాళ్లకు గుడ్డి వాళ్లకు మూగ వాళ్లకు చెవిటి వాళ్లకు మతి స్థిమితం లేని వాళ్లకు ఇలా రకరకాల సేవా కార్యక్రమాలు చేస్తున్నాడు. వారి తల్లిదండ్రులు పనిచేయని స్థితిలో ఉన్నా గాని తను కూలి పని చేసుకుంటూ వచ్చిన కొంత డబ్బుతో ఇలా సేవా కార్యక్రమాలు చేస్తున్నాడు ఈ సేవ కార్యక్రమాలను గుర్తించి ఈరోజు కళ సుబ్బారావు కళావేదిక శ్రీ త్యాగరాజ గాన సభ చిక్కడపల్లి హైదరాబాద్ లో జినియస్ బుక్ ఆఫ్ రికార్డు ఇంటర్నేషనల్ సర్టిఫికెట్ అందుకున్నారు వికలాంగుడు ఓదెల నరేష్ .ఇంకా మంచి అవార్డులు మారెన్నో పొందాలని ఇంకా అందరితో మంచి పేరు తెచ్చుకోవాలని పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ఇద్దరు నిందుతులు అరెస్ట్ రిమాండ్‌కి తరలింపు

**24 గంటల్లో దొంగతనం కేసును చేధించిన పోలీసులు**

**25 గ్రాముల బంగారం స్వాధీనం..**

**వివరాలు వెల్లడించిన వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి**

వేములవాడ, సెప్టెంబర్ 10 (వాయిస్ టుడే): వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామం రాజానగర్ కి చెందిన శ్రీరాముల శ్రీనివాస్ తన ఇంటి పునరుద్ధరణలో భాగంగా తన ఇంటికి కలర్ వేయడానికి వేములవాడ కు చెందిన ఇద్దరు వ్యక్తులు నందెల్లి అనిల్ కుమార్, సయ్యద్ అఫ్రోజ్ లను కలసి కలర్ వేయడానికి ఒప్పదం చేసుకొని గత నెలరోజులుగా ఇంటికి కలర్ వేస్తుండగా శ్రీనివాస్ తన భార్య కలిసి బెజ్జంకి వెళ్లి వచ్చేసరికి ఇంటిలో వున్న హ్యాండ్ బ్యాగ్ కనిపించలేదు. అనుమానంతో ఇల్లు అంత వెతకగా బ్యాగ్ కనిపించలేదు, బ్యాగ్ లో 25 గ్రాముల బంగారం ఎవరో గుర్తు తెలియని దొంగలు ఎత్తుకెళ్ళినట్టుగా గుర్తించి వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసివేములవాడ రూరల్ సి.ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో, ఎస్.ఐ మారుతి, సిబ్బంది తో టీమ్ ఏర్పాటు చేసి దర్యాప్తు చేయగా ఇంటికి కొద్దీ దూరంలో బ్యాగ్ కనిపించగా అట్టి బ్యాగ్ పై కలర్ మరకలు ఉండగా ఇల్లుకు కలర్ వేయడానికి వచ్చిన



ఇద్దరు వ్యక్తులను రాజనగర్ వద్ద అదుపులోకి తీసుకొని విచారించగా అట్టి దొంగతనం తామే చేసినట్టుగా ఒప్పుకోగా వారి వద్ద నుండి 25 గ్రాముల బంగారం సీజ్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగింది తెలిపారు.24 గంటల్లో దొంగతనం కేసును చేధించిన వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ మారుతి, సిబ్బంది తిరుపతి, శంకర్, యాకూబ్, రాజశేఖర్, వెంకటేష్ లను ఏఎస్పీ అభినందించారు.

# చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమించాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు



సూర్యాపేట: సెప్టెంబర్ 10(వాయిస్ టుడే ప్రతినిధి). తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో నేటి పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారంసూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొరలకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు. దున్నేవాడికి భూమి కావాలని, వెట్టిచాకిరిరద్దు చేయాలని, భూస్వామ్య విధానం రద్దు కావాలని, పేద ప్రజల హక్కులు రక్షించాలని చాకలి ఐలమ్మ పోరాటం చేశారని గుర్తు చేశారు. చాకలి ఐలమ్మ కౌలుకు తీసుకున్న భూమిని రక్షించుకునేందుకు దొరలకు వ్యతిరేకంగా పెద్ద పోరాటం చేశారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ నిర్వహించిన పాత్ర మరువలేనిది అన్నారు. ఆమె ఆశయ సాధన కోసంనేటితరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోసిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పల్లి సైదులు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు జిల్లపల్లి నరసింహారావు, వీరబోయిన రవి, నాయకులుకోడి ఎల్లయ్య,రమేష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నత్రజని వాడకం తగ్గించాలి

### వ్యవసాయ అధికారి దేవా ప్రసాద్



కోదాడ /నడిగూడెం :సెప్టెంబర్ 10(వాయిస్ టుడే ప్రతినిధి). గత 20 రోజులనుండి వాతావరణ %శీ% లో మార్పులు కారణంగా వర్షాలు కురిశాయి,దీని కారణంగా వరి పొలాలు గాలిలోని నత్రజని గ్రహించి వేపుగా పెరిగి,ఆరోగ్యంగా వున్నాయి.ఈ దశలో రైతు లు యూరియాను ఎట్టి పరిస్థితుల్లోనూ వాడరాదు,వాడిన చో తెగుళ్ల బారిన పడి దిగుబడి తగ్గే అవకాశం ఉంది,కావున అవసరాన్ని బట్టి,యూరియాను వినియోగించాలి.ఇప్పుడు వున్న వాతావరణం పరిస్తితి ని బట్టి బూజు తెగులు,పాముపోడ తెగులు,అగ్గి తెగులు ,పొట్ట కుళ్ళు తెగులు,కాండం తొలుచు పురుగు,మోగి పురుగు ఆశించే ప్రమాదం ఉంది, కావున ఎప్పటి కప్పుడు పైరును పరిశీలించి నివారణ చర్యలు తీసుకోవాలనీ వ్యవసాయ అధికారి దేవా ప్రసాద్ తెలిపారు.

## విద్యుత్ గణేష్ మండలి వినాయక మహోత్సవంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం



భద్రాచలం, సెప్టెంబర్ 10 (వాయిస్ టుడే) భద్రాచలంలోని విద్యుత్ కార్యాలయ ఆవరణ లో విద్యుత్ గణేష్ మండలి ఆధ్వర్యంలో వినాయక మహోత్సవం వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మండపం ను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ను విద్యుత్ డి ఈ. కె. జీవన్ కుమార్ ఇతర అధికారులు, సిబ్బంది తో కలిసి ఘనం గా సన్మానించారు. ఈ కార్యక్రమం లో విద్యుత్ ADE వేణు, సబ్ ఇంజనీర్ రాజారావు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు బొల్లి వెంకట్ రాజు, కొలగాని రమేష్, విద్యుత్ ఉద్యోగులు భూక్య రామకృష్ణ, పదిలం శ్రీనివాస్, జి సర్వేశ్వరరావు, త్రినాధ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, సీతారాములు పాల్గొన్నారు.

## డీజేలకు నో పర్మిషన్

### రామకృష్ణాపూర్ పట్టణ ఎస్.ఐ జి.రాజశేఖర్

రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 10 (వాయిస్ టుడే) వినాయక చవితి సందర్భంగా వినాయక మండపాల వద్ద ఊరేగింపు సమయంలో డీజేకు సంబంధించి ఎటువంటి పర్మిషన్ లేదని ఎవరైనా రూల్స్ అధిగమిస్తే డీజే లను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రామకృష్ణాపూర్ పట్టణ ఎస్.ఐ జి.రాజశేఖర్ అన్నారు. మంగళవారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డిజే యజమానులకు కౌన్సిలింగ్ ఇచ్చి ముందస్తుగా 13 మందిని తహసిల్దార్ ముందు బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల జిల్లాలో ఎక్కడ డీజే లకు ఎలాంటి అనుమతులు లేవని తెలిపారు.



## భద్రాచలం ఏజెన్సీలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి: సిపిఎం డిమాండ్

భద్రాచలం, సెప్టెంబర్ 10 ( వాయిస్ టుడే) : భారీ వర్షాలకు భద్రాచలం ఏజెన్సీ లోని అనేక గ్రామాలలో విష జ్వరాలతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని, తక్షణమే భద్రాచలం ఏజెన్సీలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని సీపీఎం డిమాండ్ చేసింది. గిరిజన గ్రామాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, విష జ్వరాలు ప్రబలకుండా తగు చర్యలు చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఎం.బీ.నర్సారెడ్డి అధ్యక్షతన జరిగిన సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ సమావేశం లో మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భద్రాచలం ఏజెన్సీ వ్యాప్తంగా గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు, వరదలకు విష జ్వరాలతో ఇంటికో మనిషి మంచాన పడ్డారని డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ మొదలగు విష జ్వరాలు ప్రబలుతున్నాయని అన్నారు. భద్రాచలం కేంద్రంగా ఉన్న ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ తో పాటు భద్రాచలం ఏజెన్సీలోని అన్ని పీ.హెచ్.సి లలో డాక్టర్లు ఉండేలా చూడాలని, అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో విష జ్వరాలకు సంబంధించిన అన్ని రకాల రక్తపరీక్షలు నిర్వహించాలని అన్నారు. కురుస్తున్న భారీ వర్షాలకు అనేక గ్రామాలు వరద ముంపుకు గురవుతున్నాయని ఈ నేపథ్యంలో గ్రామపంచాయతీల ద్వారా ప్రత్యేకంగా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, పట్టణ నాయకులు సున్నం గంగా, వై వెంకట రామారావు, పి సంతోష్ కుమార్, నాదెళ్ల లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి, ఎన్ .నాగరాజు, యు జ్యోతి, కుంజా శ్రీనివాస్ జీవనజ్యోతి , సిహెచ్. మాధవరావు, భూపేంద్ర, కోరాడ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు..

## నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఓ.ఎస్.డి పారితోష్ పంకజ్



భద్రాచలం, సెప్టెంబరు 10 ( వాయిస్ టుడే): భద్రాచలం గోదావరి తీరం లో గణేష్ నిమజ్జన ఏర్పాట్లను ఓ.ఎస్.డి పారితోష్ పంకజ్ మంగళవారం ఆకస్మికంగా ఈ పైసీలించారు. ప్రతి ఏటా రాష్ట్ర నలుమూలల నుండి వేల సంఖ్య లో గణేష్ విగ్రహాలను గోదావరి లో నిమజ్జనం కోసం భద్రాద్రి కి తీసుకొస్తుంటారు. ఈ సందర్భం ఓ.ఎస్.డి పారితోష్ పంకజ్ మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. పారిశుద్ధ పనులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. భక్తుల కొరకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా గజాయితగాళ్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా గోదావరి మొదటి ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తుండడంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు అధికారులకు సహకరించాలన్నారు. వరద ఉధృతి ఎక్కువగా ఉండటం వలన ప్రజలు కరకట్టవైపు రాకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్, సిబ్బంది ఉన్నారు.

# వాడవాడలా తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు జరపండి

## 21న హైద్రాబాద్‌లో రాష్ట్ర స్థాయి తెలంగాణ విలీన దినోత్సవ సభ

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : నిజాం కు వ్యతిరేకంగా ప్రజలను పోరాటాల వైపు నడిపించి తెలంగాణకు విముక్తి కలిగించి విశాల భారతంలో విలీనం చేసిన నాటి కమ్యూనిస్టు పోరాట యోధులు, అమరవీరులను స్మరించుకుంటూ సెప్టెంబర్ 11 నుంచి 17వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా పార్టీ, ప్రజా సంఘాల శ్రేణులకు పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ నుంచి మంగళవారం గూగుల్ మీట్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ నిజాం రాచరిక పాలనలో వెట్టిచాకిరి, అంటరానితనం, నిరక్షరాస్యత, నిరుద్యోగం, కటిక దారిద్ర్యం హైద్రాబాద్ రాష్ట్ర ప్రజలను వెంటాడుతున్న తరుణంలో కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో ఆంధ్ర మహాసభ సంఘటిత ఉద్యమాలకు పిలుపునిచ్చి నిజాం రాచరిక వ్యస్థను కూల్చివేయడం జరిగిందని అన్నారు. ఈ మహోద్యమంలో ఎందరో కమ్యూనిస్టులు, ఉద్యమకారులు నేలకొరిగారని వారి త్యాగాలను నేటితరానికి వివరించాల్సిన అవసరం ఉందన్నారు. నాడు రైతాంగ పోరాటంలో పంచిన భూముల్లో నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ మూడో వంతు కూడా పంచలేదని విమర్శించారు.



కొంత మంది అవకాశవాదులు పోరాటాన్ని తామే చేసినట్లుగా చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. సాయుధ పోరాటానికి తామే వారసులమంటూ బిజెపి నాయకులు రాజకీయంగా లబ్ధిపొందేందుకు ప్రయత్నిస్తున్నారని, తెలంగాణ విముక్తికోసం త్యాగాలు చేసిందేవరో ప్రజలకు తెలుసన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఈ నెల 11 నుంచి 17వరకు గ్రామగ్రామాన ఉత్సవాలు నిర్వహించి సభలు, సమావేశాలు, జెండావిష్కరణ కార్యక్రమాలు చేపట్టి నాటి కమ్యూనిస్టుల స్ఫూర్తిని చాటాలని, సెప్టెంబర్ 21న హైద్రాబాద్ లో జరిగే తెలంగాణ విలీన దినోత్సవ సభకు జిల్లా నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు.



## తడగొండలో హెల్త్ క్యాంప్ డాక్టర్ రేణుక ఆధ్వర్యంలో

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 10: బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో అంబేద్కర్ భవనం వద్ద మంగళవారం హెల్త్ క్యాంపు నిర్వహించిన డాక్టర్ రేణుక. గ్రామంలో 64 మందికి పరీక్షలు నిర్వహించగా ముగ్గురికి జ్వరం ,సాధారణ జరం నలుగురికి ,మలేరియా ముగ్గురికి ఉన్నట్లు తెలిపారు. వారికి మందులను పంపిణీ చేశారు. ఇంటి పరిసరాలు శుభ్రంగా చేసుకొని వేడి నీటిని వడబోసి తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రేణుక, సూపర్వైజర్ శశి కుమార్,ఏఎన్ఎం వసంత నాయకులు చేపూరి కనకయ్య, ఆశా వర్కర్లు సునీత, అనసూయ తదితరులు ఉన్నారు.



## రైతుల సమాచారంతో జాతీయ పక్షిని రక్షించిన ఫారెస్ట్ అధికారులు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 10: బోయినపల్లి మండల లోని పంట పొలాల్లో అనారోగ్యంతో మంగళవారం నెమలి దర్శనం ఇచ్చింది. లింగంపల్లి నారాయణ కు చెందిన వ్యవసాయ పొలం అనారోగ్యంతో ఉన్న నెమలి కనపడడంతో దీంతో స్థానిక రైతులు ఫారెస్టు అధికారులకు సమాచారం ఇవ్వగా మండల బీట్ ఆఫీసర్ అనిత తన సిబ్బందితో కలిసి జాతీయ పక్షి నెమలిని చికిత్స నిమిత్తం లోని అటవీ క్షేత్రాధికారి కార్యాలయం హెడ్ క్వార్టర్స్ తరలించామని తెలిపారు. జనవాసంలోకి పంట పొలాల్లోకి వస్తే హింసించకుండా సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం అందించిన గ్రామస్తులు గుంటి శంకర్, బొజ్జ ప్రభాకర్, దాసరి సుధాకర్, లింగంపల్లి నారాయణ, యాదగిరి లను గ్రామస్తులు అభినందించారు.



## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 10: బోయిన్పల్లి మండలం రత్నంపేట గ్రామంలో చిట్యాల చాకలి ఐలమ్మ వర్ధంతిని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించరు. చిట్యాల చాకలి ఐలమ్మ జననం సెప్టెంబర్ 26, 1895, మరణం సెప్టెంబర్ 10,1985, వరంగల్ జిల్లా రామపర్తి మండలం కిష్టాపూర్ గ్రామంలో ఓరుగంటి సాయిలు, మల్లమ్మ దంపతులకు జన్మించడం జరిగింది. తెలంగాణ ఉద్యమకారిని వీరవనితగా చాకలి ఐలమ్మ గుర్తింపు పొందింది. భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ, ఆ రోజులు నిజం నవాబుకు, ఆయన తొత్తులైన బడా భూస్వాములకు, దొరలకు వ్యతిరేకంగా సాయిధ పోరాటంలో తన ఇల్లునే కార్యాలయంగా మార్చిందామే, గొప్ప అభ్యుదయవిప్లవజాల కమ్యూనిస్టు పార్టీ నాయకురాలు.బాంచన్ నీ కాల్మొక్త అన్న జనం చేత బంధువుకు చేత పట్టించింది. వెట్టి చాకిరి చేసేవారు అలగా జనం కాదు, సహస్రవృత్తులు చేసే సకలజనమని చాటి చెప్పింది. ప్రజలను చైతన్య పరిచిన గొప్ప వీర నాయకురాలు చిట్యాల చాకలి ఐలమ్మ. నిజాం రాష్ట్రం ఆంధ్ర మహాసభ నాయకత్వంలో భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సబండ వర్గాలకు స్వేచ్ఛ వాయు లందించి భూస్వాములకు, వారి అరాచకాలకు వ్యతిరేకంగా ఎదురింటి ధైర్యంగా నిలబడ్డ వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ. ఈ కార్యక్రమంలో బోయినపల్లి మండల సిపిఎం పార్టీ శాఖ కన్వీనర్ గురిజాల శ్రీధర్, జిల్లా సిపిఎం పార్టీ అనుబంధ రైతు సంఘం అధ్యక్షులు రామంచా అశోక్, మండల నాయకులు ఆవుల రాములు, అనుముల రవి, పంతల మల్లయ్య, పూదరి లింగయ్య, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెద్ది వసంత ట్రస్ట్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం పంపిణీ

భీమదేవరపల్లి వాయిస్ టుడే సెప్టెంబర్ 10: హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గ్రామంలో ముజ్జిగ తిరుపతి అనారోగ్యంతో వృత్తి చెందడం జరిగినది వారికి పెద్ది వసంత ట్రస్ట్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మామగారైన పెద్ది వెంకటనారాయణ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జూనియర్ నాయకులు తాళ్ల పెల్లి సదానందం గౌడ్ డబ్బా శంకర్ మాచర్ల సదానందం గౌడ్ సాగంటి వెంకటేశ్వర్లు ఎలుక పెల్లి శ్రీనివాస్ అల్లగొండ సదానందం దుబాయ్ కుమారస్వామి భీమదేవరపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



వాయిస్ టుడే

హైదరాబాద్
బుధవారం, 11 సెప్టెంబరు 2024



## కొందుర్గు మండల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ స్కూల్ అండ్ కాలేజ్‌ని సందర్శించిన మండల ధర్మ సమాజ్ పార్టీ కన్వీనర్ డప్పు రవీందర్

షాద్ నగర్ /వాయిస్ టుడే /సెప్టెంబర్ 10: రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలలోని టీజి డబ్ల్యూ ఆర్ ఎస్ స్కూల్ మరియు కాలేజీ లో విద్యార్థులు విష జ్వరాలతో బాధపడుతున్న సంగతి తెలిసి సోషల్ వెల్ఫేర్ స్కూల్ ను సందర్శించిన కొందుర్గు మండల కన్వీనర్ డప్పు రవీందర్ మహారాజ్ హాస్టల్లో అనారోగ్యానికి గురైన విద్యార్థుల పట్ల అక్కడ ఉన్న సిబ్బందిని అడిగిన సమయంలో సోషల్ వెల్ఫేర్ స్కూల్లో దాదాపు 600 మంది విద్యార్థులు ఉండగా 200 మంది వారి వారి స్వ గ్రామాలకు వెళ్లిపోయారని అక్కడ ఉన్న సిబ్బంది చెప్పడం జరిగింది. విషయం ఏమిటనీ అడగగా ఇక్కడ కనీస సౌకర్యాలు బాగా లేక విద్యార్థులు విష జ్వరాలతో అనారోగ్యంతో వారికి కేటాయించిన డార్మెంట్రీ రూములలో పడుకొని ఉన్నారనీ దాదాపు 20 మందికి పైగా జ్వరాలతో బాధపడుతూ ఉన్నారని జ్వరం తగ్గని వారిని తల్లిదండ్రులను పిలిచి వారి ఇంటికి పంపిస్తున్నామని అక్కడ ఉన్న సిబ్బంది వివరణ ఇవ్వడం జరిగింది. అత్యవసరంగా కావలసినవి శానిటేషన్ టాయిలెట్స్ వాటర్ లీకేజీ కాకుండా శుభ్రపరచుట స్కూలు ఏర్పాటు అయినప్పటి నుండి కూడా విద్యార్థులకు ప్లే గ్రౌండ్ లేక ఇబ్బందులు పడుతున్నారు. డైనింగ్ టేబుల్స్ కూడా లేవని కూర్చొని చదువుకోవడానికి బెంచెస్ కూడా లేవు. స్టడీ చేర్స్ వారి సొంత డబ్బులతో తెచ్చుకొని విద్యార్థులు చదువుకుంటున్నారని పక్కనే ఇండియన్ గ్యాస్ గోదాం ఉన్నదని మెయిన్ రోడ్డుకు ఆనుకొని ఉన్న ఈ హాస్టల్ పిల్లలకు ప్రమాద పరిస్థితి పొంచి ఉన్నదిని వారు అన్నారు. ఇదే విషయంపై ఉన్నతాధికారులకు రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగిందని రెండు రోజుల క్రితమే స్థానిక ఎమ్మెల్యే ను కలవడం జరిగిందని వారు తెలిపారు. తక్షణమే హాస్టల్లో పేద మధ్యతరగతి సంబంధించిన విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల సమస్యలపై ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ధర్మసమాజ్ పార్టీ మండల కన్వీనర్ డప్పు రవీందర్ అన్నారు.విద్యార్థుల ఆరోగ్య విషయంపై కొందుర్గు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ అమృత జోసెఫ్ ని కలిసి వివరణ అడుగగా నిన్న ఆల్రెడీ మేము అక్కడ క్యాంపు ఏర్పాటు చేశాము.వీలైతే రేపు నేనే స్వయంగా వెళ్లి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని చూసి వైద్యం చేస్తానని డాక్టర్ అమృత జోషిప్ మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కో కన్వీనర్ రాములు, వెంకటేష్ పాల్గొన్నారు.

## శ్రీ మద్ది అంజన్నకు ప్రత్యేక పూజలు

**మంగళవారం సందర్భంగా దేవస్థానానికి పోటెత్తిన భక్తులు**

**ఈనెల12 నుంచి 15 వరకు స్వామి వారి పవిత్రోత్సవాలు**

**12 తేదీ మధ్యాహ్న ఒంటిగంట నుంచి గర్భాలయ దర్శనం రద్దు**

**దేవస్థానం ఈవో ఆకుల కొండలరావు వెల్లడి**



జంగారెడ్డిగూడెం, సెప్టెంబర్ 10 (వాయిస్ టుడే): ఏలూరుజిల్లా, జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం గ్రామంలో తెల్ల మద్ది చెట్టు క్రింద స్వయంభువులై వెలిసిన శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో మంగళవారం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. దేవస్థానం చుట్టుపక్కల ప్రాంతాల నుంచే కాకుండా రాష్ట్ర నలుమూలల నుంచి స్వామివారి దర్శనానికి భక్తులు తరలివచ్చారు. శ్రీస్వామి వారి ఆలయం చుట్టూ 108 ప్రదక్షణలు చేసి, మొక్కుబడులు తీర్చుకుని, శ్రీ స్వామి వారికి అత్యంత ప్రీతీకరమైన తమలపాకులు (నాగవల్లీ దళములు)తో అష్టోత్తరం పూజలను, అన్నప్రాసనలు, వాహనం పూజలను ఆలయ అర్చకులచే నిర్వహించుకున్నారు. శ్రీ స్వామి వారి దర్శనానికి అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులకు అనారోగ్య సమస్యల తలెత్తకుండా బొర్రంపాలెం పి హెచ్ సి సిబ్బంది వైద్యసేవలు అందించారు. శ్రీ స్వామి వారి దర్శనార్థం విచ్చేసిన సుమారు 1200 మంది భక్తులకు శ్రీ స్వామి వారి నిత్యాన్నదాన సత్రంలో అన్నప్రసాద వితరణ చేశారు. మధ్యాహ్నం ఒంటిగంట వరకూ శ్రీ స్వామి వారి దేవస్థానానికి వివిధ సేవల రిపేణా 1,04,100 రూపాయిల ఆదాయం సమకూర్నట్లు దేవస్థానం ఈవో ఆకుల కొండలరావు తెలిపారు. శ్రీ స్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఈవో కొండలరావు తెలిపారు.

**12వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంట నుంచి గర్భాలయ దర్శనం రద్దు: ఈవో ఆకుల కొండలరావు..**

శ్రీ స్వామి వారి దేవస్థానం లో ఈనెల 12వ తేదీ నుంచి 15 వరకు పవిత్రోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో 12వ తేదీ మధ్యాహ్నం ఒంటి గంట నుంచి గర్భాలయ దర్శనం నిలిపి వేస్తున్నట్లు దేవస్థానం ఈవో ఆకుల కొండలరావు తెలిపారు. తిరిగి 15వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు పునఃప్రారంబించబడుతుందని తెలిపారు.

## పేకాట శిబిరంపై దాడి, ఆరుగురి అరెస్ట్..

కొయ్యలగూడెం, సెప్టెంబర్ 10 (వాయిస్ టుడే) ఏలూరు జిల్లా,కొయ్యలగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని కన్నాపురం గ్రామంలో పేకాట శిబిరంపై కొయ్యలగూడెం ఎస్ఐ చంద్ర శేఖర్ సిబ్బందితో జాడిచేసి పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. మీరు వద్ద నుంచి 61,500 రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు కొయ్యలగూడెం ఎస్సై చంద్ర శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా కొయ్యలగూడెం ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో ఎవరైనా పేకాట, కోడిపందాలు నిర్వహించిన లేదా కోడి కత్తులను కలిగి ఉన్న తయారుచేసిన, కోడి కత్తులు సరఫరా చేసిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొయ్యలగూడెం మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల పట్ల చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ప్రతి ఒక్కరూ పోలీసు లు తీసుకుంటున్న చర్యలకు సహకరించి సమాచారాన్ని డయల్ 112 లేదా కోయ్యల గూడెం ఎస్ఐ కి తెలియ చెయ్యాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ చంద్ర శేఖర్ పేర్కొన్నారు.





# ముంపు ప్రాంతాల్లో వారిని పునరావాస కేంద్రాలకు తరలింపు: జిల్లా కలెక్టర్ ప్రశాంతి

### ఇరిగేషన్ పరిధిలో చేపట్టవలసిన అత్యవసర పనులపై సమీక్షా

### వరదలు పై టెలి కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశనం..



రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి): గోదావరి కి వరద ఉధృతి, వాతావరణ శాఖ హెచ్చరికలు నేపథ్యంలో లోతట్టు, ముంపు ప్రాంతాల్లో వారిని పునరావస కేంద్రాలకు తరలించాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి అధికారులకు సూచించారు. ఈ మేరకు సమన్వయ శాఖల అధికారులతో కలిసి రెవిన్యూ, పోలీసు యంత్రాంగం అప్రమత్తమై పునరావాస కేంద్రాలను తరలింపు, వరద నీరు చేరే మార్గాలలో హెచ్చరికల జారీ చేసి ప్రజలను అప్రమత్తం చెయ్యాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ విడిది కార్యాలయం నుంచి క్షేత్ర స్థాయి సమన్వయ శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్, అంతకు ముందు ఇరిగేషన్ అధికారులతో ఇరిగేషన్ కాలువల తక్షణం మరమ్మత్తులు పై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, గోదావరి నది తీర ఎగువ ప్రాంతంలో అధిక వర్షపాతం నమోదు కావడంతో భద్రాచలం, మధ్యప్రదేశ్ , చత్తీస్ ఘడ్ ప్రాంతాల నుంచి వేగంగా వరద నీరు గోదావరి నదికి చేరుతోందన్నారు. ఆమేరకు వాతావరణ శాఖ హెచ్చరికలను జారీ చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం గోదావరీ నదికి ఎనిమిది లక్షల క్యూసెక్కుల వరద నీరును ధవళేశ్వరంబ్యారేజీ నుండి దిగువకు విడుదల చేస్తున్నామన్నారు. సాయంత్రం నాటికి మొదటి ప్రమాదక హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందని, రానున్న 24 గంటల్లో రెండవ ప్రమాద హెచ్చరిక చేరుకుంటుందని తెలిపారు. ముంపు లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. తగిన ఏర్పాట్లు భోజన వసతి, వైద్య శిబిరం, ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలని అన్నారు. గర్భిణీలు బాలింతలు చిన్నారుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. వైద్య సహాయం కోసం అవసరమైతే ఆసుపత్రిలో వైద్య సేవలు అందించాలన్నారు. పునరవాస కేంద్రం నుంచి వెళ్లే సమయంలో 3000 వేలు ఆర్థిక సహాయం అందజేయాలన్నారు.టిఆర్ 27 కింద తగిన ప్రతిపాదనను సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని , వైద్య శిబిరాలు, బెడ్ షీట్స్, శానిటేషన్ పనులు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో మానవ, పశువుల ప్రాణా నష్టం లేకుండా చూసుకోవాలన్నారు. రహదారిపై వరద నీరు ప్రవహిస్తున్న ప్రాంతాల్లో తగిన హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ట్రాఫిక్ ను నియంత్రించాలని పోలీసు అధికారులు ఆమేరకు రెవిన్యూ యంత్రాంగంతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో చేపల వేటకు వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలని, గోదావరిని చూసేందుకు వొచ్చే దారుల్లో బారికేడ్లను ఏర్పాటు చేయాలన్నారు. గోదావరికి వరదల నేపథ్యంలో మంగళవారం, బుధవారం వినాయక నిమజ్జనాలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రభుత్వ యంత్రాంగం అధ్వర్యంలో వాటిని తీసుకుని నిమజ్జనం చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఆమేరకు ప్రజలు , నిర్వాహకులు సహకరించాలన్నారు. కొవ్వూరు డివిజన్ పరిధిలో ఎక్కువగా గణేశ్ నిమజ్జనం ఘట్లు ఉన్నాయని చెప్పారు. నిమజ్జన సమయంలో ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన యంత్రాంగానికి విగ్రహాలు అప్పగించి సహకరించాలని కోరారు. గోదావరీ లో విగ్రహాలు నిమజ్జనం కోసం రెవిన్యూ, పోలీసు, ఫైర్, మత్స్య పంచాయతీ, మునిసిపల్ తదితర శాఖలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.ఇరిగేషన్ అధికారులు రాజమండ్రి కొవ్వూరు డివిజన్ పరిధిలో అత్యవసరంగా చెప్పవలసిన చేపట్టవలసిన పనులపై కార్యవర్గ కార్యాచరణ సిద్ధం చేసుకుని ఆయా పనులను పూర్తి చేయాలన్నారు. రాజమండ్రి డివిజన్లో రెండు పనులు, కొవ్వూరు డివిజన్ లో 6 ఆరు పనులకు సంబంధించి ఇరిగేషన్ అధికారులు కలెక్టర్ కు నివేదిక అందజేశారు.జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు మాట్లాడుతూ, రాజమండ్రి, సీతానగరం , నిడదవోలు, నల్లజర్ల, దేవరపల్లి, గోపాలపురం తదితర మండలాల్లో ముంపు ప్రాంతాలను గుర్తించడం, అక్కడ నుండి లోతట్టు ప్రాంతాల కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించడం పై దృష్టి కేంద్రీకరించాలని ఆదేశించారు. సీతానగరం ములకల్లంక , రాజమండ్రి అర్బన్ బ్రిడ్జిలంక, కేతవారిలంక, వెదురు లంక , పల్లి పాలెం తదితర ప్రాంతాల్లో ఉన్న వారిని పునరావాస కేంద్రాలకు తరలించడం పై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఆర్డీవో మాట్లాడుతూ, ఇప్పటికే కలెక్టరు వారి ఆదేశాల మీదగా బ్రిడ్జిలంక, కేతవారిలంక, వెదురు లంక కు చెందిన కుటుంబాలను తరలించడం జరిగిందన్నారు. విద్యుత్ సరఫరా పరంగా ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడడం, వైద్య ఆరోగ్యశాఖ తరపున శిబిరాల నిర్వహణా, మునిసిపల్ , పంచాయతీ ఆధ్వర్యంలో శానిటేషన్, క్లోరినేషన్ పనులు చేపట్టాలన్నారు. అగ్ని మాపక మత్స్య శాఖ అధికారులు తగిన బోట్లను , సిమ్మర్ లను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. వ్యవసాయ శాఖ, హార్టికల్చర్ ఆధ్వర్యంలో ముంపు గురైన పంటల వివరాలను సేకరించాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, జిల్లా రెవెన్యూ అధికారి జి నరసింహులు, ఇరిగేషన్ అధికారులు కే కాశీ విశ్వేశ్వరరావు, కే రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిని కొనసాగించాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట సెప్టెంబరు10( వాయిస్ టుడే ప్రతినిధి.) చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిని కొనసాగించుటకు అందరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరిగిన చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని, చాకలి ఐలమ్మ చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతు ఆనాటి పాలకులు ఏ విధంగా ప్రజలను హింసించారో తన పోరాటం ద్వారా ప్రపంచానికి తెలిపిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కలక్టర్ తేలిపారు. ప్రత్యేకంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రానికి గొప్ప చరిత్ర ఉందని. తెలంగాణ కోసం గొప్ప పోరాటాలు చేసిన వారిలో చాకలి ఐలమ్మ ఒకరని కలెక్టర్ తెలిపారు.గత పోరాట ఫలితాలే నేటి స్వాతంత్ర్య తెలంగాణ అని, వాటి బీజాలను నేటి వ్యక్తులు మర్చిపోతున్నారని,

ప్రజలలో చైతన్యం తీసుకొచ్చిన పొరటయోధులను గుర్తు పెట్టుకోవాలని కలెక్టర్ కోరారు. చదువుతోనే ప్రజలలో చైతన్యం కలుగుతుందని, స్థిరమైన ప్రణాళిక తీసుకొని అంధరూ కలిసి పరిష్కారం కోసం అన్వేషించాలి. సమాజంలో వెనుకబడిన వారికి సాయం అందించేందుకు ముందుకు రావాలని, సమాజంలో ఎన్నో అవకాశం వస్తుంటాయి వాటిని సద్వినియోగం చేసుకొని ముందుకు పోవాలని కలెక్టర్ సూచించారు. చాకలి ఐలమ్మ ధైర్యాన్ని స్ఫూర్తిగా తీసుకొని పోరాడాలని, సమాజంలో మహిళలు ముందుకు వచ్చినప్పుడు అసలైన చైతన్య కలుగుతుందని కలేక్టర్ పేర్కోన్నారు. మహానుభావుల ఆశయాలు, ఆకాంక్షలు స్ఫూర్తిని కొనసాగించాలని కలక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ అభివృద్ధి అధికారి అనసూయ ,డిటిఓ రవికుమార్, డిడబ్ల్యూఓ నరసింహారావు, టీఎన్జీవో సెక్రటరీ దున్న శ్యామ్, డి సి డి ఓ లత, డిఇఓ అశోక్ ,డిటిడిఓ శంకర్, చాకలి ఎస్సీ సాధన కమిటీ చైర్మన్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ నాగయ్య,రజక ఉద్యోగుల సంగం రాష్ట్ర వైస్ ప్రసిడెంట్ అచ్చయ్య,జిల్లా అధ్యక్షులు ఉపేందర్, రజిత ఉద్యోగుల జిల్లా వైస్ ప్రెసిడెంట్ జై సైదులు, చాకలి ఎస్సీ సాధన కమిటీ మహిళా నాయకురాల్లు ఏ పద్మ, యాకలక్షి, కే నిర్మల, భి శైలజ,ప్రజాసంఘాలు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 10 (వాయిస్ టుడే) తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా రామకృష్ణాపూర్ పట్టణంలోని బి.జోన్ రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం గౌరవ అధ్యక్షులు గాండ్ల సమ్మయ్య ,ఎస్.ఆర్.కె స్కూల్ కరస్పాండెంట్ ఉప్పలయ్య, రజక సంఘం అధ్యక్షులు నడిగోట తిరుపతి ,మహిళా అధ్యక్షురాలు జలిగం రాజేశ్వరి, కోశాధికారి కంచర్ల శ్రీనివాస్ ,ప్రధాన కార్యదర్శి మణికంఠ రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## భూమికోసం భుక్తి కోసం రజాకార్లను ఎదిరించి పోరాడి వీరనారి చాకలి ఐలమ్మ: ఎమ్మార్వో సునిత

ముదిగొండ మండలం సెప్టెంబర్ 10 వాయిస్ టుడే: ముదిగొండ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను తహశీల్దార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు..రెవిన్యూ సిబ్బందితో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించిన తహశీల్దార్ సునిత ఎల్జిబెత్.. ఈ సందర్భంగా తహశీల్దార్ సునిత మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ భూమికోసం భుక్తి కోసం రజాకార్లను ఎదిరించి పోరాడి వీరనారి చాకలి ఐలమ్మ అని సాయుధ పోరాటంలో ఆమె చూపిన తెగువని కొనియాడారు..ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ



షాద్ నగర్ /వాయిస్ టుడే /సెప్టెంబర్ 10: భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐఎం ఆధ్వర్యంలో వీరనారి చిట్యాల ఐలమ్మ గారి 39వ వర్ధంతి నీ ఫరూక్నగర్ మండల ఎంపీడీవో కార్యాలయంలో ఆమె విగ్రహానికి ఘనంగా పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ రాజు మండల నాయకులు శీను నాయక్ మాట్లాడారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ ఎం పార్టీ ఆధ్వర్యంలో వీరనారి సాకలి ఐలమ్మ గారి వర్ధంతి సభలను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు ఈరోజు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని వక్రీకరణ చేస్తూ తెలంగాణ సాయుధ పోరాటం ముస్లిం రాజుకు హిందువులకు మధ్య జరిగిన పోరాటంగా వక్రీకరణ చేస్తూ సెప్టెంబర్ 17న విమోచన దినము అని అంటున్నారు కానీ ఇది ముమ్మాటికి పచ్చి అబద్ధమని అన్నారు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూమి కొరకు భుక్తి కొరకు వెట్టి చాకిరి విముక్తి కొరకు పోరాడింది కమ్యూనిస్టు లే అన్నారు ఆ వారసత్వాన్ని కమ్యూనిస్టుల వారసత్వం అని అంటారు ఈరోజు బిజెపి పార్టీ వాళ్లు దానికి మతం రంగు పులిమి వక్రీకరణ చేస్తూ విలీన దినం కాదు విమోచన దినము అని అంటున్నారు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసత్వం మీరు నిజంగా పాల్గొంటే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏ గ్రామంలోనైనా మీ యొక్క ఆనవాళ్లు ఏమైనా ఉన్నాయా మీరు ఒకసారి పరిశీలన చేసుకోవాలని అన్నారు ఇక్కడ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం హిందువులకు ముస్లింలకు జరిగిన పోరాటం కాదు మగ్దుమ్ మైనద్దీన్ షోయబుల్లాఖాన్ ఇంకా చాలామంది ముస్లింలు ఈ పోరాటంలో పాల్గొన్నారు అంటే కులాలకు మతాలకు అతీతంగా సాగిన పోరాటాన్ని మతం రంగు పులిమి వక్రీకరణ చేయడం సిగ్గుచేటు అయిన విషయమని అన్నారు ఇప్పటికైనా బిజెపి ఆర్ఎస్ఎస్ వాళ్లు కళ్ళు తెరిచి చూడాలని చెప్పేసి అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఈశ్వర్ నాయక్ .కావాలి రాజు .లక్ష్మి పద్మా రెడ్డి .శ్రీకాంత్ .ముఖిత్. పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహా కిషోర్



రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి) సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహా కిషోర్ పేర్కొన్నారు. ఇటువంటి నేరాలు పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు.తూర్పుగోదావరి జిల్లాలో పోలీస్ అధికారులు సిబ్బందికి, సైబర్ నిపుణులుచే సైబర్ క్రైమ్స్, ఆన్లైన్ మోసాలపై తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ రెండు రోజులపాటు శిక్షణ ఇప్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంతోనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేస్తామన్నారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్( సోషల్ మీడియా అండ్ సైబర్ సెల్) జి. ఉమామహేశ్వరరావు, సబ్ ఇన్స్పెక్టర్ ఎం. అయ్యప్ప రెడ్డి మరియు సిబ్బంది ఆధ్వర్యంలో సైబర్ నేరాలను అరికట్టేందుకు జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్లో సైబర్ క్రైమ్ పై అవగాహన ఉన్న సిబ్బందికి రెండు రోజులపాటు శిక్షణ ఇప్పించారు.కర్నూలు కి చెందిన తెలుగు సైబర్ ఆర్మీ( ఫౌండర్ మరియు సీఈవో) రామాంజనేయులు, సైబర్ క్రైమ్ ఇన్వెస్టిగేటర్ మరియు అడ్వైజర్ చే శిక్షణ నిర్వహించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరాలు గురించి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్లకు మరియు సిబ్బందికి కేసు ఇన్వెస్టిగేషన్లో సాంకేతిక పరిజ్ఞానంతో ఏ విధంగా పురోగతి సాధించాలో సైబర్ నిపుణులచే శిక్షణ ఇప్పించినట్లు చెప్పారు. ప్రజలు అధిక లాభాలు వస్తాయని ఆన్లైన్ లో తెలియని వారికి ఎటువంటి పరిస్థితిలోనూ డబ్బులు పంపి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. అటువంటి మోసాలు జరిగినప్పుడు టోల్ ఫ్రీ నంబర్లను సంప్రదించాలని, సైబర్ క్రైం విభాగంలో రిపోర్టు చేయాలని ఎస్పీ చెప్పారు.కొత్త వ్యక్తులు ( సైబర్ నేరస్తులు ) చేసే ఎస్సెమ్మెస్, యూట్యూబ్ వీడియో లింక్స్, యాప్స్ మొదలైనవి తిరస్కరించాలని, ట్విటర్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, టెలిగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే ప్రకటనలు మరియు ఆఫర్ల పట్ల ఆకర్షితుల అవ్వ వద్దని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.పెద్దలు, యువత, విద్యార్థిని, విద్యార్థులు సైబర్ నేరాల బారిన పడకుండా ఉండేందుకు అవగాహన కలిగి ఉండాలన్నారు.అపరిచిత వ్యక్తుల నుండి వచ్చిన ఫోన్ కాల్స్,మెసేజ్లకు లకు స్పందించకూడదన్నారు. బ్యాంక్ అకౌంట్ వివరాలు ఆధార్, పాన్ వివరాలు, ఏటీఎం నెంబర్ వివరాలు లేదా పిన్ వివరాలు,ఓటిపి వివరాలు కానీ అపరిచిత వ్యక్తులతో పంచుకోకూడదని ఎస్పీ సూచించారు.లోన్ మొత్తాలకు ఆశపడి మోసపూరిత లోన్ యాప్లను ఇన్స్టాల్ చేయవద్దన్నారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 కి కాల్ కాల్ చేయాలని, Cybercrime.gov.in పోర్టల్లో బాధితుల పేరు, మెయిలింగ్ అడ్రస్, ఇతర వివరాలను ఫిర్యాదులో పేర్కోవాలని సూచించారు.



# కాజీపేటలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

వాయిస్ టుడే, హనుమకొండ: తెలంగాణ సాయుధ రైతాంగా పోరాట యోధురాలు, బహుజన పోరుబిడ్డ, నిజాం నియంత్రత్వానికి వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత, ఓరుగల్లు పోరుబిడ్డ చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం కాజిపేట్ సిద్దార్థనగర్ (ఐలమ్మ చౌరస్తా)లో మాజీ కార్పొరేటర్, ఐలమ్మ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ చైర్మన్ నార్లగిరి రామలింగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదిపత్య వాదంపై ఆయుధం ఎక్కుపెట్టి, అన్యాయాన్ని నిలదీసి, సివంగి వివక్షపై విరోచితంగా పోరాడి, దొరతనాన్ని ఎదిరించి వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. చాకలి ఐలమ్మ నిజాం దొరల గుండెల్లో భయం అనే సునామి పుట్టించి, అణగారిన రైతాంగ ప్రజల కోసం ఉద్యమించిన విప్లవకారిణి. దున్నేవాడిదే భూమి అన్న నినాదంతో సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ఒక నిప్పు కనికై.. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన యోధురాలు.. దొరలు, దేశ్ ముఖ్ ల, రజాకారుల దురగాతలని ఎదిరించిన కొంగు నడుముకు చుట్టి కొడవలి చేపట్టి నైజాం సర్కార్ తో పాటు విస్నూరు దొరల ఆగడాలను ఎదిరించిన వీరనారి.. చీకటి బతుకులో వెలుగు నింపిన ఆశాదీపం.. తెలంగాణ వీర వనిత చిట్యాల ఐలమ్మ అని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్ల గిరి రమేష్, బిఆర్ఎస్ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్, మిట్టపల్లి రమేష్ కుమార్, ఎండి అఫ్జల్, మాచర్ల ప్రభాకర్, బిజెపి నాయకులు ఉడతల బాబురావు, చాంద్ పాషా, జీవన్, భగవాన్ ఉపాధ్యాయ, సంపత్, సదానందం, గడ్డం అశోక్, రజక సంఘం నాయకులు సమ్మయ్య, రుద్రాక్ష, దువ్వ కనకరాజ్, బరిగెల వినయ్, యాకుబ్ నాయక్, రవి నాయక్, రఘు నాయక్, పాలడుగుల సురేందర్, మాజీ కార్పొరేటర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో ఘనంగా గణేశ్ నవరాత్రి ఉత్సవాలు



వాయిస్ టుడే/యాదగిరిగుట్ట:యాదగిరిగుట్ట లో సన్ రైజ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేశ్ నవరాత్రి వేడుకల సందడి కొనసాగుతోంది. గణపతి బప్పా మోరియా నామస్మరణతో ఊరూవాడా మారుమోగుతున్నాయి. అందంగా అలంకరించిన మండపాల్లో కొలువుదీరిన గణనాథులు పూజలు అందుకుంటున్నారు. బీసీ కాలనీలలో గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు. సన్ రైజ్ యూత్ సభ్యులు గ్యాదపాక రాజు,కాటబత్తిని శ్రీనివాస్ పబ్బల వెంకటేష్ మందోజు నరేష్, బొర్ర రమేష్, ఎల్లప్ప మని, మహేష్,చిన్న చందు అఖిల్, శెంకర్ పోతన మహేష్, రుద్రక్ష మహేష్ పాల్గొన్నారు.


# సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక చాకలి ఐలమ్మ

**ఐలమ్మ పోరాట స్ఫూర్తి మనందరికి ఆదర్శం**

**వర్ధంతి వేడుకల్లో మండలి డిప్యూటీ చైర్మన్, ఎంపీ, ఎమ్మెల్యేలు**



వాయిస్ టుడే, హనుమకొండ: సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ మరియు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. తెలంగాణ వీరనారి, సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా హన్మకొండ హంటర్ రోడ్డులోని చాకలి ఐలమ్మ విగ్రహానికి శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, సత్య శారదాదేవి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రజాస్వామిక పోరాటానికి స్ఫూర్తినిచ్చిన ఐలమ్మ సేవలను, ఆమె ధైర్యసాహసాలను గుర్తుచేశారు. మహిళా చైతన్యానికి, సాధికారతకు, వెనుకబడిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని అభివర్ణించారు. అనాడు నిరంకుశ నిజాం రజాకార్లను, దేశ్ ముఖులకు వ్యతిరేకంగా పోరాడిన యోధురాలు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మనందరికి ఆదర్శమనీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, కార్పొరేటర్లు మామిండ్ల రాజు, చీకటి శారద ఆనంద్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ పోరాట అస్తిత్వం చాకలి ఐలమ్మ

**శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్**

వాయిస్ టుడే, హనుమకొండ: తెలంగాణ పోరాట అస్తిత్వం వీరవనిత చాకలి ఐలమ్మ అని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ అన్నారు. మంగళవారం చాలక ఐలమ్మ 39వ వర్ధంతి పురస్కరించుకొని హనుమకొండ బాలసముద్రంలో గల బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం బండా ప్రకాశ్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు, పీడిత వర్గాల ప్రతీక, అన్యాయాన్ని ఎదురించిన వీరవనిత చాకలి ఐలమ్మ అన్నారు. భూ స్వాములు, పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయురాలు అని కొనియాడారు. కేసీఆర్ హయాంలో నాటి తెలంగాణ ప్రభుత్వం మహనీయులను గుర్తించి జయంతులను, వర్ధంతులను అధికారికంగా నిర్వహించిందని తెలిపారు. మన అస్తిత్వానికి మనం ఇచ్చే సముచిత గౌరవం అంటే ఐలమ్మ విగ్రహాలను ప్రతిష్టించడం అని బండా ప్రకాశ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, సోదా కిరణ్, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అర్హులైన వారికి పి ఎస్ హెచ్ ఎం పోస్టులు ప్రకటించాలి

**ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సదాశివుడు**

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా సెప్టెంబర్ 10 నవాబుపేట్: మండలం లోని పలు గ్రామాలలో సభ్యత నమోదు కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులను వారి సమస్యలపై మాట్లాడుతూ జీవో నెంబర్ 11, 12 సవరించి బిఈడి అర్హత కలిగిన ఉపాధ్యాయుల కు పిఎస్ హెచ్ఎం పోస్టు కల్పించాలని, మరియు పదివేల పిఎస్ హెచ్ఎం పోస్టులు ప్రభుత్వం వెంటనే ప్రకటించాలి. మరి అంతే కాకుండా ఫిట్మెంట్ 50% పిఆర్సి ఇవ్వాలి ,ఉపాధ్యాయుల పెండింగ్ బిల్స్ వెంటనే క్లియర్ చేయాలని ఇప్పటికి పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను వెంటనే ప్రకటించాలని జిల్లా శాఖ పక్షాన ప్రభుత్వాన్ని కోరినారు ప్రాథమిక పాఠశాలలో పాత పద్ధతిలో టైం టేబుల్ ను కొనసాగించాలి విద్యార్థులకు పాఠశాలలో 40 నిమిషాలు బోధన సమయం ఎక్కువగా కావడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు . గతంలో ఉదయము 9:00 నుండి సాయంత్రం 3. 35 నిమిషముల వరకు పాఠశాల సమయపాలన ఉండేది కానీ ఇప్పుడు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4.15 నిమిషాల వరకు నడుపుతున్నారు కానీ విద్యార్థులు సాయంత్రం సమయంలో బాగా మానసికంగా శారీరకంగా స్ట్రెస్ కు గురై



విద్యార్థులు నీరసపడుతున్నారు కావున ఇట్టి విషయాన్ని ప్రభుత్వం గ్రహించి విద్యార్థుల ఆరోగ్యం ఇబ్బందులు పడకుండా ప్రాథమిక పాఠశాలల సమయాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరినారు, ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు సదాశివుడు, ప్రధాన కార్యదర్శి విజయ్ గౌడ్, యన్మన్ గండ్ల పిఎస్ హెచ్ఎం డాక్టర్ జి శ్రీనివాస్ ,బూత్పూర్ మాజీ మండల అధ్యక్షులు యాదయ్య, ,మండల వైస్ ప్రెసిడెంట్ రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల సమస్యలు సమస్యలు పరిష్కరించుకుంటే 15వ తేదీ తరువాత విధులు బహిష్కరణ

**కార్మికుల సమస్యలపై జిల్లా కలెక్టర్ స్పందించాలి**

**లేకుంటే సమ్మె తప్పదు: జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ**

అనకాపల్లి, సెప్టెంబర్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి): అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రి, మరియు జిల్లా వ్యాప్తంగా ఆసుపత్రి లలో పనిచేస్తున్న కార్మికులు సమస్యలు పై జిల్లా కలెక్టర్ స్పందించాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శికోన లక్ష్మణ కోరారు. మంగళవారం సంఘం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ ఆసుపత్రిలోని శానిటేషన్, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్ కార్మికులు 10రోజు నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రి లో పేద రోగులుకు సేవలు చేస్తున్న శానిటేషన్, పెస్ట్ కంట్రోల్ వర్కర్లు, సెక్యూరిటీ సూపర్వైజర్ల నిరసనలు అధికారులు ప్రజా ప్రతినిధులుపట్టించుకోపోవడం చాలా బాధాకరం అని వాపోయారు.

(దళారీ) కాంట్రాక్టర్ల పెట్టడం వలన ప్రతి నెలా సక్రమంగా జీతాలు ఇవ్వకుండా వర్కర్ల జీవితాలతో వారు ఆటలాడుకుంటున్నారని లక్ష్మణ మండిపడ్డారు. కార్మికుల కష్టార్జితం దాచుకున్న పిఎఫ్ డబ్బులు కూడాకాంట్రాక్టర్లు దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కార్మికులఅందరికీ ఈ నెల 15వ తేదీలోగా బకాయి ఉన్న అన్ని నెలల జీతాలు చెల్లించాలని, జీఓల ప్రకారం జీతాలు పెంచాలని, 2021 జూన్ నెల నుండి రావాల్సిన వేతనానికి తగిన పిఎఫ్ డబ్బులు మొత్తం లెక్కలు చెప్తూ జమ చేయాలని, ఇఎస్ఐ కార్డులు ఇవ్వకుండా ప్రతి నెల ఇఎస్ఐ పేరుతో వేతనంలో కట్ చేసుకున్న డబ్బులు మొత్తం తిరిగి కార్మికులుకు చెల్లించాలని ఈ న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయకపోతే జిల్లా వ్యాప్తంగా 15వ తేదీ తరువాత నుండి విధులు భవిష్కరణ వంటి కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు కార్యక్రమం లో ఎస్. సొంతోష్, అడ్డా ప్రసాద్,నూకరాజు, రామ్ ప్రసాద్, కిరణ్, ప్ సుధీర్, వర ప్రసాద్,వెంకట లక్ష్మి,జగన్నాధ్ రావు,నారాయణ రావు,సన్యాసి రావు, కృష్ణ శివ,వరలక్ష్మి,, రామకృష్ణ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.




# సీఎం రేవంత్ రెడ్డిపై ఘాటుగా విమర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు

**యూట్యూబర్లు సోషల్ మీడియా లేకపోయి ఉంటే నీ గెలుపు ఎక్కడ**

**అధికారంలోకి రాగానే అన్ని మర్చిపోయావా రేవంత్ రెడ్డి**

షాద్ నగర్ /వాయిస్ టుడే /సెప్టెంబర్ 10: జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే చర్లకోల లక్ష్మారెడ్డి భార్య శ్వేత రెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో టిఆర్ఎస్ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు లక్ష్మారెడ్డి కుటుంబాన్ని పరామర్శించడానికి జడ్చర్ల వెళుతున్న తరుణంలో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎన్ హెచ్ 44 హైవే పైన టిఆర్ఎస్ ముఖ్య నాయకులు అయినటువంటి ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మరియు షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ లతో కలిసి జడ్చర్ల బయలుదేరుతున్న సమయంలో హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి యూట్యూబర్లపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. అధికారంలో రాకముందు ఈ యూట్యూబ్ ఛానల్ ని అడ్డం పెట్టుకొని అడ్డమైన వ్యాఖ్యలు చేసి అవాస్తవాలను వాస్తవాలు చేసింది నువ్వు కదా, ఇప్పుడు అవే యూట్యూబ్ ఛానల్ నీ అక్రమాలను, నీ మాట తప్పిన తీరును, నీ మోసలను ఎండ కట్టడానికి పనిచేస్తున్నాయని యూట్యూబ్ ఛానల్ లను తక్కువ చేసి మాట్లాడమన్నది చాలా విడ్డూరంగా ఉంది అన్నారు. రేవంత్ రెడ్డి తన అవసరమైతే ఒక తీరు అవసరమయ్యే ఒక ఇంకో తీరు అంటే ఒడ్డు దాటకముందు ఓడ మల్లన ఒడ్డు దాటక బోడ మల్లన్న తీరులో ప్రవర్తిస్తున్నాడని విమర్శించారు.ఈ యూట్యూబ్ లను వాడుకొని గత ప్రభుత్వం మీద ఆరోపణలు చేసి, ఉన్నది లేనట్టు లేనిది ఉన్నట్టు చెప్పి అధికారంలోకి వచ్చింది నువ్వు కాదా నీ బండారని బట్టబయలు చేసి నీ అవినీతిని బయట పెడుతుంటే తట్టుకోలేక పోతున్నావు. మీ అక్కసును యూటోబర్ల మీద చూపిస్తున్నావు బిడ్డ యూట్యూబర్లు తలుచుకుంటే గద్య దించడం పెద్ద విషయం ఏమి కాదు గుర్తుంచుకో అంటూ విమర్శించారు.

# జిల్లా ఎస్పీని కలిసిన రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ సభ్యులు

రాయికల్( వాయిస్ టుడే): జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ సభ్యులు మంగళ వారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ ఆధ్వర్యంలో సమాజంలో జరుగుతున్న పలు అసాంఘిక కార్యకలాపాలు,సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నిర్మూలన,రక్షణ చట్టాలు వంటి అంశాలపై విద్యార్థిని,విద్యార్థులకు, యువతి, యువకులకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేయనున్న సదస్సుకు ఎస్పీ నీ హాజరు కావాలని కోరడం జరిగిందనీ ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షులు వాసరి రవి, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్ తెలిపారు.ఇట్టి అంశాలపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సానుకూలంగా స్పందించారని,వినాయక నిమజ్జనం అనంతరం ఇట్టి సదస్సు ఏర్పాటు చేయాలని ఎస్పీ సూచించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రెస్ క్లబ్ జేఏసీ నిజ నిర్ధారణ కమిటీ సభ్యులు సింగిడి శంకరయ్య,బొంగొని శ్రీనివాస్,కార్య వర్గ సభ్యులు కల్లెం శ్రీనివాస్,ఇమ్మడి విజయ్,రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.





ఎస్ ఎల్ ఎన్ ఎస్ బాయ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి యాదగిరిగుట్టలో 5వ వార్డు లో విఘ్నేశ్వర స్వామి పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

- వాయిస్ టుడే/యాదగిరిగుట్ట

## రాయికల్‌లో ఉచిత నేత్ర వైద్య శిబిరం

### మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలి: తహసిల్దార్ ఖయ్యూం



రాయికల్(వాయిస్ టుడే) భవిష్యత్తులో నిరుపేదల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని తహసిల్దార్ ఖయ్యూం అన్నారు. మంగళవారం రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి కంటి హాస్పిటల్ వైద్యులచే పట్టణంలోని బాలుర పాఠశాలలో చేపట్టిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ శిబిరంలో 265మందికి కంటి పరీక్షలు చేయగా 84 మందికి కంటి ఆపరేషన్ కోసం గుర్తించి 44 మందిని ఆపరేషన్ కోసం హాస్పిటల్ కు వైద్య బృందంతో సహా తరలి వెళ్లారు.ఇట్టి సందర్భంగా మాట్లాడుతూ రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.లయన్స్ క్లబ్ సుమారు 1913 మందికి కంటి ఆపరేషన్లతో పాటుగా మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్,వైద్యులు డాక్టర్ ఉదయ్ కుమార్, సబీర్ మహమ్మద్,ప్రభాకర్,లయన్స్ క్లబ్ మాజీ డీసీలు మ్యాకల రమేష్,బత్తిని భూమయ్య,కాటి పెల్లి రాం రెడ్డి,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్,కోశాధికారి కట్ల నర్సయ్య,ఉపాధ్యక్షులు కుర్మా సుదర్శన్ రెడ్డి, కనపర్తి శ్రీనివాస్,లయన్స్ క్లబ్ సభ్యులు ఎద్దండి దివాకర్,దాసరి గంగాధర్,బొమ్మ కంటి నవీన్,గంట్యాల ప్రవీణ్,సాంబారు శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్ మోసారపు సంతోష్, గ్రామీణ వైద్యులు ప్రవీణ్,ఉప్పుల నవ్య, యువకులు బాపురపు రాజీవ్,మారంపల్లి రాం కి తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో మరణించిన పోలీస్ జాగిలం షైనీకి ఘనంగా అంతిమ వీడ్కోలు

**జిల్లా పోలీస్ శాఖకు పోలీస్ జాగీలం షైనీ అందించిన సేవలు మరువలేనివి**

**అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 10: మంగళవారం జిల్లా పోలీస్ డాగ్ స్క్వాడ్లో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ జాగిలం అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది.గత నెల రోజులుగా బ్లడ్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఈ రోజు తుది శ్వాస విడిచింది.ప్రేలుడు పదార్థాలను కనిపెట్టడంలో నైపుణ్యత కలిగిన షైనీ మరణించడం జిల్లాకు తీరని లోటని అడిషనల్ ఎస్పీ పంకజ్ పరితోష్ అన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలతో ఈ రోజు జాగీలం షైని కి ఘనంగా అంతిమ వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.2014 సంవత్సరంలో జన్మించిన పోలీస్ జాగిలం షైనీ 2016లో జిల్లా పోలీస్ డాగ్ స్క్వాడ్లో విధులలో చేరి సుమారుగా పది సంవత్సరాల పాటు తన సేవలను అందించడం జరిగింది.30 కి పైగా పేలుడు పదార్థాలను గుర్తించిన ఘటనలో పాల్గొని సమర్థవంతంగా విధులను నిర్వర్తించిందని తెలిపారు.జిల్లాలో వి.ఐ.పి ల పర్యటనల్లో విధులు నిర్వర్తించడం,ల్యాండ్ మైన్స్ ను గుర్తించడం వంటి సేవలను అందించిందని,ఎక్కువ శాతం మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో తన సేవలు అందించిందని తెలియజేసారు.అనంతరం షైనీ భౌతిక కాయానికి పోలీసు అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఓఎస్డి కార్యాలయంలోని డాగ్ స్క్వాడ్ నుండి అంతిమయాత్రగా బయలుదేరి జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు షైనీ కి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి చంద్రభాను,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,1టౌన్ సీఐ కరుణాకర్,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు,ఆర్ఐ ఆపరేషన్స్ రవి ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## మేము సైతం స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత

మందమర్రి సెప్టెంబర్ 10 (వాయిస్ టుడే) మందమర్రి పట్టణంలోని గాంధీ బొమ్మ నివాసి అయిన డ్రైవర్ పరమేష్ సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడికి ముగ్గురు ఆడపిల్లలు అంత్యక్రియలకు డబ్బులు లేని కుటుంబం ఈ విషయం తెలుసుకున్న మేము సైతం స్వచ్ఛంద సంస్థ దాతల సహకారంతో మంగళవారం 6,100 రూపాయలను ఆర్థిక సహాయం గా అందించారు. ఈ కార్యక్రమంలో మేము సైతం అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్, తూర్లపాటి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఫిరాయింపులను ప్రోత్సాహించిందే బిఆర్ఎస్ పార్టీ: కడియం

**బిఆర్ఎస్ నాయకులకు మాట్లాడే నైతిక అర్హత లేదు**

**ప్రతిపక్ష పార్టీలను విలీనం చేసుకున్న నీచ చరిత్ర**

**హైకోర్టు తీర్పుపై న్యాయ నిపుణులతో చర్చిస్తాం**

**విమర్శకుల నోళ్లు మూపించే విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటాం**

వాయిస్ టుడే, వరంగల్ జిల్లా: పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ నేతలకు లేదని మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు ఫిరాయింపులను ప్రోత్సహించి ప్రతిపక్ష పార్టీల శాసనసభా పక్షాలను విలీనం చేసుకున్న నీచ చరిత్ర బీఆర్ఎస్ దని మండిపడ్డారు. హైకోర్టు తీర్పుతో ఏదో అయిపోయిందని, అప్పుడే ఉపఎన్నిక వచ్చిందన్నట్లుగా సంబరాలు చేసుకోవడం వారి దిగజారుడుతనానికి నిదర్శనమని, వారి అజ్ఞానం పట్ల జాలి పడుతున్నానని అన్నారు. గతంలో కాంగ్రెస్, టీడీపీ



ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ లో చేర్చుకున్నప్పుడు ఆ పార్టీ నేతలకు ప్రజాస్వామ్య విలువలు గుర్తుకురాలేదా అని ప్రశ్నించారు. న్యాయవ్యవస్థపై తనకు పూర్తి విశ్వాసం ఉందని, హైకోర్టు సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పు కాపీలు ఇంకా తమకు అందలేదని కడియం తెలిపారు. కోర్టు తీర్పుపై న్యాయ నిపుణులతో చర్చిస్తున్నామని, వారి సలహాల మేరకు భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. హైకోర్టు తీర్పును గౌరవిస్తామని అన్నారు. విమర్శించే వారి నోరు మూపించే విధంగా, ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు.

**నియోజకవర్గ అభివృద్ధి కోసమే ప్రతీ క్షణం ఆలోచిస్తా..**

150 కోట్లతో ఘనపూర్ నియోజకవర్గంలో రోడ్లను అభివృద్ధి చేయబోతున్నామని పేర్కొన్నారు. అందుకు సంబంధించి ఇప్పటికే ప్రభుత్వానికి స్పష్టమైన నివేదిక అందజేశామని వెల్లడించారు. మంజూరు వచ్చిన పనులకు వెంటనే టెండర్లు పిలిచి అగ్రిమెంట్లు చేసుకొవాలని సూచించారు. CCR కింద 100 కోట్లతో, MRR కింద 30 కోట్లతో, SCP కింద 20 కోట్లతో పనులు ప్రారంభించ బోతున్నామని తెలియజేశారు. మంజూరు అయిన పనులకు టార్గెట్లు పెట్టుకొని టెండర్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఎనిమిది నెలల కాలంలో పనులు పూర్తి చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పిస్తామని అన్నారు. విధుల్లో నిర్లక్ష్యం గా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. నియోజకవర్గ అభివృద్ధికి అధిక నిధుల కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నియోజకవర్గం అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ శాఖ అధికారులు డిఈ, ఏఈలు, వర్క్ ఇన్స్పెకటర్లు ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



## భూమి కోసం - భుక్తి కోసం పోరాడిన వీర నారి ఐలమ్మ : ఐద్వా నివాళి

భద్రాచలం, సెప్టెంబర్ 10 (వాయిస్ టు డే ) అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) స్థానిక కమిటీ ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు. స్థానిక ఐద్వా కార్యాలయం లో మంగళవారం చిట్యాల ఐలమ్మ వర్ధంతి సభ ఐద్వా పట్టణ అధ్యక్షురాలు సున్నం గంగ అధ్యక్షతన జరిగింది. ఐలమ్మ చిత్రపటానికి సీనియర్ నాయకురాలు నాదెండ్ల లీలావతి పూలమాల వేసి నివాళులర్పించారు. ఐద్వా పట్టణ కార్యదర్శి డి సీతా లక్ష్మీ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ఆడదంటే అబల కాదు ఆదిశక్తి అనీ నిరూపించినట్లు తెలిపారు. ఇంటికి ఆకలి అనిఎవరైనా వస్తే కడుపునిండా అన్నం పెట్టి మాతృత్వాన్ని చాటుకునేవారనీ అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకముగా బాంచన్ దోర నీ కాళ్లు మొక్కుతా అనే నీచ సంస్కృతికి ఎదురొడ్డి పోరాడిన వీరనారి మన చాకలి ఐలమ్మ అని పేర్కొన్నారు. చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మహిళా సమస్యలపై పోరాడాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాల్లు జి. జీవన్ జ్యోతి, జి రాధా, ఎం. సుబ్బలక్ష్మి , మచ్చా రమ, వై. పూర్ణిమ, గౌతమి ఏ జే, యు.జ్యోతి పాల్గొన్నారు.

## ఏరియాలో 2024-25 సంవత్సరంనకు వర్క్ పీపుల్ స్పోర్ట్స్ & గేమ్స్ అసోసియేషన్ కమిటీ ఎంపిక



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 10 ) కొత్తగూడెం ఏరియా జీఎం ఆదేశానుసారం ఈ సంవత్సరం 2024-25 నకు గాను కొత్తగూడెం ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ & గేమ్స్ అసోసియేషన్ కో ఆర్డినేటర్, జనరల్ కెప్టెన్ వివిధ స్పోర్ట్స్ కెప్టెన్ ల నియామకాల కొరకై కమిటీ సమావేశం కొత్తగూడెం ఏరియా డీజీఎం(పర్సనల్) బి. శివ కేశవరావు సమక్షంలో నిర్ణయించడం జరిగింది. ఈ కమిటీ సమావేశంలో స్పోర్ట్స్ కోఆర్డినేటర్ గా జే. రాంబాబు జనరల్ కెప్టెన్ గా కే. నాగమోహన్ నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వి.మల్లికార్జున రావు, కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, స్పోర్ట్స్ హానరరీ సెక్రటరీ ఎం శ్రావణ్ కుమార్ డివై. పిఎం, ఏఐటీయూసీ జి. వీరాస్వామి సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జే. గట్టయ్య, ఐఎన్టీయూసీ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎస్. కే గౌస్, ఫిట్ సెక్రటరీ జీఎం ఆఫీస్ సిహెచ్ సాగర్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతా రెడ్డి మృతి

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా సెప్టెంబర్: 10: జడ్చర్ల నియోజకవర్గ లో .ఆయన విజయంలో ఆమె పాత్ర అమోఘం. రాజకీయంగా సామాన్య స్థాయి నుండి మంత్రి స్థాయికి ఎదిగిన ఆయన వెనక వెన్నంటి ఉన్న బలం బలగం ఆమె. గెలుపులో మరియు ఓటమిలో నేనున్నా అంటూ భుజం తట్టి ప్రోత్సహించిన నేస్తం ఆమె. కానీ నేడు ఆయనను విడిచి అనంత లోకాలకు పయనమయింది .జడ్చర్ల నియోజకవర్గ మాజీ మంత్రి లక్ష్మారెడ్డి శాసనసభ్యులు డాక్టర్ చెర్ల కోల లక్ష్మారెడ్డికి సతీ వియోగం కలిగింది. గత కొంతకాలంగా అనారోగ్యానికి గురైన లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతా రెడ్డికి చెన్నైలోని ఓ హాస్పిటల్లో చికిత్స చేయించారు. అనారోగ్యం నుండి కోలుకుంటుంది అనే తరుణంలోనే మృత్యువు వెంటాడింది. సోమవారం రాత్రి 10 గంటల 30 నిమిషాల వ్యవధిలో తుది శ్వాస విడిచారు. డాక్టర్ లక్ష్మారెడ్డి కి కొండంత అండగా ఉన్న శ్వేతా రెడ్డి అనారోగ్యానికి గురి కావడంతో ఆమె ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న ఫలితం లేకపోయింది. ఆమె మరణం వార్త తెలియగానే మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మరియు ఆమె కుటుంబ సభ్యులు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు శోకసముద్రంలో మునిగిపోయారు. తన సతీమణి పార్థివ దేహాన్ని చూడగానే లక్ష్మారెడ్డి కన్నీటి పర్యంతమయ్యారు. శ్వేతా రెడ్డి పార్తివదేహానికి రాజకీయ ప్రముఖులు కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు జడ్చర్ల నియోజకవర్గం ప్రస్తుత ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మరియు రెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. టిఆర్ఎస్ పార్టీ హరీష్ రావు , శ్రీనివాస్ గౌడ్, చించోడ్ అభిమన్య రెడ్డి , తదితరి రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## పీవీ విజ్ఞాన కేంద్రంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలి: కలెక్టర్

**ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, కస్తూర్బా పాఠశాల తనిఖీ**

**నిధులను విడుదల చేసేందుకు చర్యలు చేపడతా**




వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: నూతనంగా నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రంలో ఆడిటోరియం, యాంపి థియేటర్, సైన్స్ మ్యూజియం, గ్యాలరీ, మెడిటేషన్ సెంటర్, క్రీడా స్థలం, విగ్రహాలు, తదితర పనులకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను నాణ్యతగా పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర లోని మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్మారకార్థం నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న వివిధ నిర్మాణ పనులను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విజ్ఞాన కేంద్రంలో నిర్మాణ పనులకు సంబంధించిన వివరాలను అధికారులను, సంబంధిత నిర్మాణ సంస్థ ప్రతినిధులను వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పనులకు సంబంధించి కలెక్టర్ పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పీవీ విజ్ఞాన కేంద్రంలో నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

అనంతరం వంగరలోని ఉన్నత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన అన్ని విభాగాలను సందర్శించి వాటికి సంబంధించిన సమాచారాన్ని సంబంధిత వైద్య ఆరోగ్య సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలు నిమిత్తం ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యులు, సిబ్బందికి సూచించారు. ఆరోగ్య కేంద్రంలోని ఎక్స్ రే యంత్రం పనిచేయకపోవడంతో దానిని మరమ్మతు చేసేందుకు తగిన ప్రతిపాదనలు తయారుచేసి పంపించాలని వైద్యాధికారులను ఆదేశించారు. అదేవిధంగా భీమదేవరపల్లి లోని కస్తూర్బా బాలికల పాఠశాల, కళాశాలను కలెక్టర్ సందర్శించారు. ఈ విద్యాసంస్థలోని తరగతి గదులు, కిచెన్, పాఠశాల ఆవరణను పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా మంజూరైన నిధులతో చేపట్టిన గదుల మరమ్మతు, టాయిలెట్స్ నిర్మాణం, విద్యుత్తు పనులను గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఇంకా ఏవైనా అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు అందిస్తే సంబంధిత పనులను పూర్తి చేసేందుకు నిధులను విడుదల చేసేందుకు చర్యలు చేపడతానని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డీఈవో వాసంతి, డిఎంహెచ్వో డాక్టర్ లలితా దేవి, ఆర్డీవో వెంకటేష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బూరెడ్డిపల్లి భూఅక్రమాలపై విచారణ జరపాలి

### జిల్లా కలెక్టర్‌కు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి లేఖ



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా, సెప్టెంబర్ 10: జడ్చర్ల మండలంలోని బూరెడ్డిపల్లి భూముల్లో జరుగుతున్న అక్రమాలపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కోరారు. ఆ ప్రాంతంలోని రెండు సర్వే నెంబర్లలో వందల కోట్ల విలువైన 106 ఎకరాల ప్రభుత్వ భూములు ఉండగా వాటిని అక్రమ మార్గాల్లో దక్కించుకోవడానికి కొంతమంది చేస్తున్న ప్రయత్నాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. ఈమేరకు మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కి లేఖ రాసారు. బూరెడ్డిపల్లిలోని సర్వే నెంబర్ 102లో ఉన్న 61.18 ఎకరాలు, సర్వే నెంబర్ 117లో ఉన్న 45.02 ఎకరాల భూములను కొందరు ప్రైవేటు వ్యక్తులు ఇప్పటికే కొంత మేరకు అన్యాక్రాంతం చేసారని, అసలు సర్వే నెంబర్లకు బై నెంబర్లు వేసి ప్రభుత్వ భూములను కూడా రిజిష్టర్ చేసుకున్నారని తన దృష్టికి వచ్చిందని చెప్పారు. ప్రభుత్వ భూములను ఎంతో కాలంగా సాగు చేసుకుంటున్న పేదలను దళారీలు బెదిరిస్తున్నారని, ఆ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని కూడా తనకు తెలిసిందన్నారు. ఈ భూముల్లో జరుగుతున్న అక్రమాలపై పత్రికల్లో కూడా కథనాలు వస్తున్నాయన్నారు. మార్కెట్లో ఎకరా సుమారు రూ.6 కోట్లకు పైగా పలుకుతున్న ఈ ప్రభుత్వ భూముల విలువ రూ.600 కోట్లకు పైగా ఉంటుందని, ఈ భూములను వివిధ మార్గాల్లో కాజేయడానికి కొందరు ప్రైవేటు వ్యక్తులు, కొందరు నేతల బినామీలు ప్రయత్నిస్తున్నారని ఈ భూములు అన్యాక్రాంతం కాకుండా తక్షణం చర్యలు తీసుకోవాలని అనిరుధ్ రెడ్డి జిల్లా కలెక్టర్ ను తన లేఖలో కోరారు. కాగా జడ్చర్లలోని సర్వే నెంబర్ 149 లో ఉన్న 7.33 ఎకరాల భూముల్లో జరిగిన అక్రమాలపై కూడా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, ఆ సర్వే నెంబర్ లో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను కబ్జాదారుల నుంచి స్వాధీనం చేసుకోవాలని మరొక లేఖను కూడా అనిరుధ్ రెడ్డి జిల్లా కలెక్టర్ కు ఇచ్చారు. సర్వే నెంబర్ 149 లో జరిగిన భూ అక్రమాలకు సంబంధించిన అధికారిక పత్రాలను కూడా కలెక్టర్ కు అందజేశారు. సాధ్యమైనంత త్వరగా ఈ భూ అక్రమాలపై విచారణ చేపట్టి ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కోరారు. జడ్చర్ల నియోజకవర్గంలో ఉన్న విలువైన ప్రభుత్వ భూముల్లో అది ప్రభుత్వ భూమి అని తెలిపే బోర్డులను పాతాలని, పట్టణ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ భూములకు ఫెన్సింగ్ వేయించడానికి కూడా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగానే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వానికి చెందిన భూములను కబ్జా చేసిన వారు ఎంతటివారైనా వదిలేది లేదని అన్నారు.